


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం

శ్రీ సత్యసాయి

బుధవారం, 29 అక్టోబర్ 2025

పేజీలు 14


# విద్యుత్ శాఖలో అవినీతి జలగలు

విద్యుత్ శాఖలో అవినీతి జలగలు రాజ్యమేలుతున్నాయి. కొంతమంది అధికారులు సిబ్బంది వినియోగదారులు రైతులనుంచి కాసుల కోసం కక్కుర్తి పడి పట్టిపీడిస్తున్నారు. పైసలు ముట్టందే ఫైల్ పై సంతకం కూడా పెట్టకపోవడం చూస్తుంటే వారి అవినీతి ఏ స్థాయిలో ఉందో చెప్పకనే తెలుస్తోంది. సత్యసాయి జిల్లాలోని ధర్మవరం, పుట్టపర్తి, కదిరి, హిందూపురం, పెనుగొండ, మడకశిర నియోజకవర్గాల్లో నీ వివిధ మండలాల్లో క్షేత్రస్థాయిలో పనిచేసి సిబ్బంది మొదలుకొని ఉన్నతస్థాయి అధికారుల వరకు పైసలు ముట్టందే పనిచేయరన్న వాదనలు ఆయా వర్గాలనుంచి వినిపిస్తున్నాయి.

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:



అదనంగా ముట్ట చెప్పకపోతే ట్రాన్స్ఫర్మర్ అనుమతి కష్టమే

కార్యాలయాల్లో అధికారుల దర్శన భాగ్యం దక్కేది కష్టమే

ధర్మవరం డివిజన్లో అవినీతి తిమింగలాలెన్నో

చిన్నపాటి పనికి నెలల తరబడి తిప్పుకుంటూ కాలయాపన

మామూలు ఇవ్వకపోతే అధికారులు చుట్టూ తిరగాల్సిందే !

కాలిపోయిన వాటికి రూ. 5000 అదనం

## కాళ్లు అరిగేలా తిరిగినా కనికరం లేకపోయే..

విద్యుత్ శాఖలో అధికారులు కూడా మామూళ్ల మత్తులో తూలుతూ అవినీతి జలగల్లా మారుతున్నారు. అడిగినంత ఇవ్వకపోతే ఏవో కారణాలు చెప్పి కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిప్పుతున్నారనీ రైతులు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ధర్మవరం పెనుగొండ మడకశిర తదితర నియోజకవర్గాల పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులు ఈ అవినీతి దందాను సాగిస్తున్నారు. వీరి అవినీతి పై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లే సాహసం చేయకపోవడంతో వారు ఆడింది ఆటపాటింది పాటగా మారిపోయింది. నూతనంగా ఇల్లు నిర్మించేవారు కనెక్షన్ తీసుకోవాలంటే రూ.10 వేలు ముట్ట చెప్పాల్సిందే ఇక ట్రాన్స్ఫార్మర్ కావాలంటే రూ.30000 నుంచి రూ.40000 ఇచ్చుకోవాలి. కనెక్షన్ దరఖాస్తు అనంతరం ఎస్టిమేషన్ మొదలుకొని విద్యుత్ సామాగ్రి అందించడం లైన్ లాగడం ఇలా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు వరకు అడుగడుగునా పైసలు ఇచ్చుకోవాల్సిందే.

02

## శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకలకు విచ్చేయండి..

### ఉప ముఖ్యమంత్రిని ఆహ్వానించిన ట్రస్టు సభ్యులు..



పుట్టపర్తి, మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలకు విచ్చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను శ్రీ సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ఆహ్వానించారు. మంగళవారం శ్రీ సత్యసాయి ట్రస్ట్ ఆర్గనైజింగ్ ట్రస్టి ఆర్జే రత్నాకర్ తో పాటు సత్యసాయి సేవాదళ్ సభ్యులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఆయన కార్యాలయంలో కలిశారు. నవంబర్ 19న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శత జయంతి వేడుకలకు రావడం జరుగుతుందని, జయంతి వేడుకలలో పాల్గొనాలని ఆహ్వానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తో పాటు తాను కూడా జయంతి వేడుకలలో పాల్గొంటానని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సత్యసాయి ట్రస్ట్ సభ్యులకు పేర్కొన్నారు.

## అనధికార లేఔట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు మూడు నెలల గడువు పొడిగింపు..

### జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్




పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న అనధికార లేఔట్లు మరియు ప్లాట్ల క్రమబద్ధీకరణకు మరో మూడు నెలలపాటు రాష్ట్ర ప్రభుత్వం గడువు పొడిగించిందని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ ప్రధాన కార్యదర్శి నుండి రాష్ట్ర ప్రభుత్వ జారీ చేసిన ఉత్తర్వులు జిల్లాకు అందాయన్నారు. ఆమోదం పొందని లేఅవుట్‌లు, ప్లాట్‌ల క్రమబద్ధీకరణ నియమాలు, 2020 కింద దరఖాస్తులను సమర్పించడానికి ప్రభుత్వం మరో మూడు (3) నెలల కాలపరిమితిని పొడిగిస్తోందన్నారు. అన్ని అనధికార లేఅవుట్‌లు, ప్లాట్‌లను ప్రణాళికా పరిధిలోకి తీసుకురావడం మరియు రాష్ట్రవ్యాప్తంగా ప్రణాళికాబద్ధమైన పట్టణ వృద్ధిని నిర్ధారించడం అనే లక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఎవరబ్బ సొమ్మని కులుకుతూ తిరిగేరూ..




## అవినీతి అధికారులపై కథనాలు ఆగవ్..



జిత్తులమారి గుమస్తా.. వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగాలను ఇప్పిస్తానని అక్రమ వసుళ్ళకు పాల్పడినట్లు పలువురు బాధితులు మేజర్ న్యూస్ దృష్టికి తీసుకొచ్చారు. ఇక ఆ వాసు పర్సెంటేజీల రూపంలో వసూలు చేస్తున్న కమిషన్లు.. కారుణ్య నియామకానికి లక్షల్లో డిమాండ్.. కార్యాలయం లో నే జుగుప్సా వ్యవహారాలు.. ఇతరత్రా అవినీతి వ్యవహారాలపై కథనాలు ఆగవ్.

ఆక్రమణలు, అక్రమాలు చేసి ఆత్మభిమానం పేరు చెబుతారా..?

అడ్డగోలుగా నిర్మించిన భవనానికి అనుమతులు ఉన్నాయా అని ప్రశ్నిస్తే.. ఎదురు దాడి చేస్తారా..

వ్యక్తులుగా తప్పులు చేసి.. అసోసియేషన్‌ని అడ్డుపెడుతున్న వీరమేతావులు..

ఖజానా కార్యాలయంలో ఆ నలుగురి బాగోతం పక్కా ఆధారాలతో..



అనుమతులు లేని ట్రెజరీ హోమ్ పునః నిర్మాణానికి వేలాది రూపాయలు వసూలు చేస్తున్న అసోసియేషన్ నాయకులు.

అనంతపురం రెవెన్యూ శాఖలో క్రియాశీలక విభాగమైన ఖజానా కార్యాలయాన్ని తమ కన్ను సన్నల్లో శాసించాలని పరితపిస్తున్న ఆ నలుగురు ఇప్పుడు ఎదురుదాడినే అస్త్రంగా ఎంచుకున్నారు. ఖజానా కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఈ అధికారులు యదేచ్ఛగా ఆక్రమణలకు అక్రమాలకు పాల్పడి.. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన ట్రెజరీ హోమ్ గురించి పత్రికలు ప్రశ్నిస్తూ కథనాలు ప్రచురిస్తే..

మిగతా 3లో

## మెడికల్ షాపులు తనిఖీ



02

## గ్రామపంచాయతీలకు సొంత నిధుల సమీకరణ పై శిక్షణ కార్యక్రమం..

### ఎంపీడీవో కుళ్లాయి స్వామి.



కూడేరు మేజర్ న్యూస్: స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఓఎస్ఆర్, ఓన్ సోర్స్, రిసోర్సెస్, గురించి గ్రామపంచాయతీ సర్పంచులకు,పంచాయితీ కార్యదర్శులకు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు,డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో గ్రామపంచాయతీలు ప్రభుత్వము నుండి వచ్చే నిధులు కాక సొంతంగా నిధులు ఏ విధంగా సమకూర్చు గల వచ్చునో తెలియజేయడం జరిగింది, ఏదైనా పని చేయాలంటే ప్రతి పని ప్రభుత్వం నుండి గ్రాంట్ వస్తేనే చేసేటట్లు కాకుండా గ్రామపంచాయతీ తన సొంత నిధులను సమకూర్చుకొను విధానము వాటి పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో పి కుళాయి స్వామి, డిప్యూటీ ఎంపీడీవో రాధాకృష్ణ, గ్రామపంచాయతీ సర్పంచులు, డిజిటల్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాకార్యకర్తలుగా నియామక పత్రాలు అందజేత..

### పయ్యావుల శ్రీనివాసులుకు అభినందనలు తెలియజేసిన ఆశ వర్కర్లు..



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నూతన ఆశా వర్కర్లుగానియమితులైన, కూడేరు కు చెందిన జె శిరీష, బ్రాహ్మణపల్లి కి చెందిన వందన ఆశా వర్కర్లుగా నియమితులు కావడంతో వారు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుడు, పయ్యావుల శ్రీనివాసులు ను మంగళవారం అనంతపురం వారి స్వగృహం నందు కలిసి వారికి ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పయ్యావుల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం వారు ఆశా వర్కర్లుగా నియమించడం సంతోషమైన విషయమని. మీ పరిధిలో ఉండే గ్రామాల యందు ప్రజలకు అందుబాటులో ఉండి వారికి వైద్య సేవలు అందించాలని. ప్రజలలో ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఆయన వారికి సూచించారు. అలాగే ఈ సందర్భంగా కూడేరు తెలుగుదేశం పార్టీ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు కలిసి శాలువా పూలహారాలతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాటా వెంకటేష్, బొమ్మయ్య, జయప్రకాష్ గౌడ్, బోయ నారాయణస్వామి, శ్రీధర్ నాయుడు, గొల్ల వెంకటేష్, ముట్టాలఅక్కలప్ప, ఎద్దుల సుధాకర్, అలాగే వైద్య సిబ్బంది సరోజ, సి హెచ్ ఓ యశోద, సూపర్వైజర్ రవీంద్ర తదితరులు పయ్యావుల శ్రీనివాసులు కలిసి అభినందనలు తెలియజేశారు.

## మెడికల్ షాపులు తనిఖీ



పామిడి, రూరల్ మేజర్ న్యూస్: పట్టణంలోని పలు మెడికల్ షాపులను డ్రగ్స్ ఏడీ వీరకు కుమార్ రెడ్డి, డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు అశోక్ రెడ్డి, మాధవి మంగళవారం తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా డ్రగ్స్ నిల్వ,కాలపరిమితి తదితర అంశాలుపై పరిశీలించారు. అనంతరం మెడికల్ షాపు యజమానులకు, నిర్వహకులకు పోలీసు స్టేషన్లో అవగాహన కల్పించారు. ఎన్ డి సిఎస్ చట్టం ప్రకారం డ్రగ్స్ వినియోగం, విక్ర యాలు సక్రమంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పామిడి సీఐ యుగంధర్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ జైపాల్ రెడ్డి, ఈగల్ ఎస్ఐ హనుమంతు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ

**పామిడి, రూరల్ మేజర్ న్యూస్:** పామిడి మేజర్ గ్రామ పంచాయతీ జనరల్ ఫండ్ నిధుల దుర్వినియోగంపై మంగళవారం డిప్యూటీ ఎంపీడీఓ దామోధర్రెడ్డి విచారణ చేపట్టారు. గతంలో ఈఓ గోపాల్ పనిచేసిన సమయంలో నిధులు దుర్వినియోగంపై అభియోగాలు రావడంతో విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అనవసర పనులకు ఎక్కువ మొత్తంలో నిధుల మంజూరు, నిబంధనలు పాటించకుండా నిధులను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలపై పలు రికార్డులను పరిశీలించారు. విచారణపై నివేదికలు తయారు చేసి ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు.





## మానవత్వానికి ముద్ర వేసిన వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్లు!

### మతిస్థిమితం లేని ఐదుగురికి కొత్త జీవితం !! చట్టరక్షకుడిగా మాత్రమే కాదు, మానవత్వ రక్షకుడిగా నిలిచిన పోలీస్ అధికారి!!

**అనంతపురం క్రైమ్ మేనేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో మరోసారి మానవత్వం ప్రత్యక్షమైంది. నగరంలోని రోడ్లపై మతిస్థిమితం కోల్పోయి, నిరాధారంగా తిరుగుతున్న ఐదుగురిని చూసి సగటు వ్యక్తి చూపు తిప్పుకున్నా, వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్లు మాత్రం హృదయంతో స్పందించారు. వారి దుస్థితి చూసి కరుణతో ముందుకు వచ్చి, వారిని అక్కున చేర్చుకొని !!మనోబంధు సేవా సంస్థ!! కు అప్పగించారు. ఆ నిరాధారుల భద్రత, ఆరోగ్యం, భవిష్యత్తు కోసం స్వయంగా పర్యవేక్షిస్తూ, వారికి జీవితంపై మరో ఆశ కలిగేలా చర్యలు తీసుకున్నారు. ఈ చర్యతో వెంకటేశ్వర్లు కేవలం చట్టరక్షకుడిగా కాకుండా, మనుష్యత్వ రక్షకుడిగా నిలిచారు. స్థానిక ప్రజలు, పోలీసు సిబ్బంది ఆయన మానవతా హృదయాన్ని ప్రశంసిస్తూ, "ఇలాంటి అధికారుల వల్లే పోలీసు విభాగంపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది," అని అభినందనలు తెలిపారు. సీఐ వెంకటేశ్వర్ల సేవ మానవత్వానికి నిదర్శనం అవుతూ, అనంతపురం పోలీసు శాఖలో కొత్త స్ఫూర్తిని నింపింది.

**అమరవీరుల స్ఫూర్తిగా రక్తదానంలో ముందుండిన సీఐ!**
ప్రాణం కాపాడే పవిత్ర సేవతో పోలీసు అధికారి ఆదర్శంగా నిలిచారు!! పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా, వారి త్యాగాలను స్మరించుకుంటూ వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్లు మరోసారి మానవతా దాతృత్వం ప్రదర్శించారు. తన విధి, సేవలో ఎల్లప్పుడూ ముందుండే ఆయన, ఈ సందర్భంలో రక్తదానం చేసి సమాజానికి గొప్ప సందేశాన్ని ఇచ్చారు. "రక్తదానం చేయండి..ప్రాణాలు కాపాడండి" అంటూ ప్రజలకు స్ఫూర్తినిచ్చిన వెంకటేశ్వర్లు,తన స్ఫూర్తిదాయక చర్యతో పోలీసు వ్యవస్థలో మానవతా పరమార్థాన్ని చూపించారు. ఉన్నతాధికారులు ఆయన సేవను అభినందిస్తూ, "విధి, మానవతా భావం కలిగిన సీఐ వెంకటేశ్వర్లు వంటి అధికారులు పోలీసు వ్యవస్థకు గౌరవం తెస్తారు," అని ప్రశంసించారు.

## విద్యుత్ శాఖలో అవినీతి జలగలు

▸▸ మొదటి పేజీ తరువాయి

లైన్ మార్చాలన్న స్తంభాలు మార్పు ఇలా ప్రతి పనికి పైసలు ఇవ్వందే పనులు జరగడం లేదు. ఎవరు ఎక్కువ అమ్యమ్యాలు ముట్ట చెపితే వారికి సంబంధించిన పనులను ప్రాధాన్యం ఇస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ధర్మవరం డివిజన్లో కొంతమంది అధికారులు సిబ్బంది ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ధర్మవరం ట్రాన్స్కో పరిధిలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాట్లలోనే ఏ పనికి వెళ్లిన మామూలు వందే అక్కడ ఒక దస్త్రం కూడా కదలని పరిస్థితి ఏర్పడింది.


**రూ. 20వేలు ఆపై ఇస్తే వెంటనే ..** ట్రాన్స్ఫార్మర్ కాలిపోతే ఒక రూపాయి ఖర్చు లేకుండా దాని స్థానంలో కొత్త దానిని అమర్చాల్సి ఉంటుంది.ఈ విషయంలో కూడా రైతులు అవసరాన్ని ఆసరాగా చేసుకొని రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు అక్రమ వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పైగా నూతన ట్రాన్స్ఫార్మర్ కోసం డీడీలు తీసిన రైతులు కూడా ఎదురుచూస్తున్నారు. సీనియర్ జాబితాను పక్కనపెట్టి కొత్తగా డీడీలు తీసిన కొందరు రైతులు నుంచి అదనంగా రూ.10వేల నుంచి రూ.20వేల వరకు అమ్యమ్యాలు ముట్ట చెబితే చాలు వెంటనే ట్రాన్స్ఫార్మర్ అనుకున్న చోటికి వాలిపోతుంది.

**తీవ్ర నిర్లక్ష్య ధోరణిలో ధర్మవరం డివిజన్ అధికారి..** ఎవరైనా కిందిస్థాయి సిబ్బంది పనులు చేయకపోవడంతో విసిగి వేసారి పోయిన బాధితులు తప్పని పరిస్థితులో డివిజన్ స్థాయి అధికారిని సంప్రదించడం జరుగుతుంది. అక్కడ న్యాయం జరుగుతుందని వెళ్లిన అమాయకులకు ఆయన ఇచ్చే నిర్లక్ష్యపు సమాధానానికి నిర్ఘాంత పోయే పరిస్థితి విద్యుత్ వినియోగదారులకు ఏర్పడుతోంది. అదే సమయంలో మమ్ములను కాదని ఆయన దగ్గరికి వెళ్ళావా ... అయినా నీకేమీ ఒరిగింది... ఆ అధికారి కంటే నేనే బెటర్ అని తెలుసుకో... అంటూ కిందిస్థాయి సిబ్బంది కూడా పనుల కోసం వచ్చిన ప్రజలపై తీవ్రస్థాయిలో మందలిస్తూ మానసిక క్షోభకు గురి చేస్తున్నారు.

**ట్రాన్స్కో డివిజన్ అధికారిపై కూటమి నేతలు సీరియస్...** ధర్మవర డివిజన్ అధికారి అనుసరిస్తున్న తీరుపై కూటమి నేతలు సైతం తీవ్ర అసహనం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ అధికారి ఎక్కడ పని చేసినా అహంకార ధోరణితో వ్యవహరిస్తుంటారన్నారు పనులు ఉన్నాయి. ఇటీవల మంత్రి కార్యాలయం నుంచి వివిధ పనుల కోసం వాకబు చేస్తే వారిపై కూడా తీవ్ర నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరించినట్లు సమాచారం. కిందిస్థాయి అధికారులు సిబ్బందిపై కూడా దురుసుగా ప్రవర్తిస్తూ నియంత లా ఆయన వ్యవహార శైలి ఉండడంతో కొందరు సిబ్బంది ఆ అధికారిపై ఫిర్యాదులు కూడా చేసినట్టు తెలుస్తోంది. ఆయన వ్యవహార శైలిపై మంత్రి కార్యాలయం కూడా గుర్రుగా ఉన్నట్లు సమాచారం. ఆయన అహంకారాన్ని అణిచివేయడంలో భాగంగా తమ కార్యాలయానికి పిలిపించి కొంత సమయం వేచి ఉండేలా చేసి తిరిగి లోపలికి అనుమతించినట్లు విశ్వసనీయ సమాచారం.

**వినియోగదారుల నుంచి ఫిర్యాదులు..** విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కొంతమంది అధికారులు ఉద్యోగులు సిబ్బంది అవినీతి పెచ్చు మీరుతుండడంతో కొంతమంది వినియోగదారులు రైతులు సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినట్లు తెలిసింది దీంతో ఉన్నతాధికారులు విజిలెన్స్ అధికారులతో గుట్టుగా విచారణ చేయిస్తున్నట్లు తెలిసింది.

## ఎంపీపీ పెద్దన్న పై అవిశ్వాస తీర్మానం వద్దంటు సీఈవో, ఆర్డీఓలకు వినతి పత్రం అందించిన ఎంపీటీసీలు





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప ఎంపీపీ పెద్దన్న పై అవిశ్వాస తీర్మానం వద్దంటూ ఎంపీపీ తో పాటు 5 మంది ఎంపీటీసీలు అనంతపురంలో సీఈఓ శివశంకర్ కు, కళ్యాణదుర్గంలో ఆర్డీఓ వసంత బాబుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎంపీటీసీలు బెలుగుప్ప1 ఎంపీటీసీ శకుంతలబాయి, బెలుగుప్ప 2 ఎంపీటీసీ ఈశ్వరప్ప, తగ్గుపర్తి ఎంపీటీసీ పుష్పావతి, శిర్పి ఎంపిటిసి నాగరత్నమ్మ, కాలువపల్లి ఎంపీటీసీ అంజనమ్మ, ఎంపీపీ పెద్దన్న ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు మాట్లాడుతూ అక్టోబర్ 3వ తేదీ ఎంపీపీ పెద్దన్న పై అవిశ్వాస తీర్మానం నిర్వహించాలని మా పేర్లతో సంతకాలు చేయించి ఎంపీపీ పెద్దన్న పై అవిశ్వాసం తీర్మానం పెట్టినట్లు సమాచారం అందడంతో, ఆ విషయం పూర్తిగా నిరాధారము, మేమే ఎంపీపి పెద్దన్న పై ఎటువంటి అవిశ్వాసము తీర్మానం చేయలేదని, తీర్మానానికి మాకుఎటువంటి సంబంధం లేదని స్పష్టంగా తెలియజేస్తున్నామన్నారు. మాకు ఎంపీపీ పెద్దన్న పై పూర్తి నమ్మకం, విశ్వాసం ఉందని ఆయన పట్ల మాకు ఎటువంటి అసంతృప్తి లేదని కావున మాకు ఎంపీపీ పెద్దన్న కొనసాగాలని సిఈ ఓ శివశంకర్ కు, ఆర్డీవో వసంత బాబుకు వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు.

## షెడ్యూల్ కులాల శాసన కమిటి చైర్మన్‌ను కలసిన ఉద్యోగ సంఘాల నాయకులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర షెడ్యూల్ కులాల శాసన సభ కమిటీ చైర్మన్, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాను మంగళవారం నగరంలోని జిల్లా పంచాయతీ రాజ్ ఉద్యోగులు సంఘం నాయకులు వర్ల శంకర్, ఆర్ఈఎఫ్ రామచంద్ర, ఎంఈఎఫ్ నారాయణ, సంఘాల నాయకులు ఉజ్వల్, గోపాల్, నాగరాజులు పుష్పగుచ్చాలు అందచేసి మర్యాదపూర్వకంగా కలిశారు.

## త్వరలోనే శ్రీసాయి గణేష్ ఫర్టిలైజర్స్ దుకాణం నిర్వాహకుడిపై చర్యలు తీసుకుంటాం - ఏడిఏ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని ఆర్టీసి బస్టాండ్ సమీపంలోని శ్రీసాయి గణేష్ ఫర్టిలైజర్స్ దుకాణంలో ఎరువులను కొనుగోలు చేసిన కూడేరు మండలం కమ్మూరు గ్రామానికి చెందిన రైతుకు రశీదు ఇవ్వకపోవడంతో గతంలోనే షోకాజ్ నోటిసులు ఇవ్వడంతో సదరు నిర్వాహకుడు సంజాయిషీ రాసిచ్చారని ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎరువుల నియంత్రణ ఆదేశం 1985 ప్రకారం శ్రీసాయి గణేష్ దుకాణం పై త్వరలో చర్యలు తీసుకుంటామని ఏడిఏ తెలిపారు.

# విగ్రహ ప్రతిష్టాపనకు వితరణ..

**10,116 రూ విరాళం ఇస్తున్న క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న**

**గుమ్మగట్ట , మేజర్ న్యూస్:** మంగళవారం గుమ్మగట్ట మండలం కె పి దొడ్డి గ్రామంలో శ్రీ మహర్షి శ్రీ వాల్మీకి విగ్రహప్ర తిష్టాపనకు విరాళం వితరణ చేసిన. క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న కలుగోడు తన స్వగృహం నందు వాల్మీకి సోదరులు ఆధ్వర్యంలో ఆయన విరాళం అందజేశారు. గుమ్మగట్ట మండలం కే.పీ. దొడ్డి గ్రామానికి చెందిన వాల్మీకి సంఘం సభ్యులు గ్రామంలో మహర్షి శ్రీ వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన దృష్టికి తీసుకెళ్ళి విరాళం కోరారు. అందుకు సమ్మతించిన ఆయన మహర్షి శ్రీ వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు ఆ గ్రామ వాల్మీక్ సంఘం సభ్యులకు .10,116 రూపాయలు విరాళా మందించి ఎలాంటి గొడవలకు తావివ్వకుండా మహర్షి శ్రీ వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. విరాళం అందుకున్న ఆ గ్రామ వాల్మీకి సంఘం కమిటీ సభ్యులు మాట్లాడుతూ విరాళం అడిగిన వెంటనే కుల, మత



రాజకీయాల కతీతంగా తన వంతు సహాయంగా విరాళం అందించి మానవతా దృక్పథం ను చాటుకున్నారని వారు కొనియాడారు. తాను కష్టించి సంపాదించిన సంపాదనలో ఉత్సవాలకు, దేవాలయాలకు, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలకు, పేదల వివాహాలకు, అన్న సంతర్పణ కార్యక్రమాలకు కాదు, లేదు అనకుండా విరాళం వితరణ చేయడం ఆయనకే సాధ్యమని వారు పేర్కొన్నారు. విరాళం అందిస్తూ అన్ని సామాజిక వర్గాల వారి నుండి మనసున్న వాల్మీకి ముద్దు బిడ్డ,గా మన్ననలు పొందడం అభినందించదగ్గ విషయమని వారు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఎవరబ్బ సొమ్మని కులుకుతూ తిరిగేరూ..

## అనుమతితోనే కార్యాలయ సమయంలో ఠాణాకు వెళ్లారా..?

ఎక్కడో ధర్మవరంలో విధులు నిర్వర్తిస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు కార్యాలయ సమయం లో అక్కడి ఏటిఓ అధికారి అనుమతి తీసుకునే అనంతపురం ఠాణాకు వచ్చారా..? లేకపోతే ఎప్పటిలాగే అనుమతులు లేకుండా రాకపోకలు సాగించారా..?

**అనంతపురం మేజర్ న్యూస్**

ఆత్మాభిమానం పేరిట ట్రెజరీ విభాగంలోని అధికారులందరూ మదన పడుతున్నారని లేపిన సరికొత్త నాటకాన్ని చూసి ట్రెజరీ అధికార సిబ్బందే గుర్రుమంటున్నారు. పాపాలు మీరు చేసి ఆ ఫలి తాలు అందరిపై నెడితే ఎలా అని ప్రశ్నిస్తు న్నారు. అసలు విషయానికొస్తే.. అనంతపురం ట్రెజరీ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్ర మాలపై వరుస కథనాలు ప్రచురితమవుతున్నా యి. ఈ నేపథ్యంలో ఆధార పూరిత ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ అధికారులే అసోసియేషన్ లో కూడా క్రియాశీలకంగా ఉండడంతో అసోసియేషన్ ని అడ్డం పెట్టుకొని బెదిరింపుల పర్వానికి దిగారు. అయినప్పటికీ.. మేజర్ న్యూస్ పాత్రికే యులు పరిశోధనాత్మక కథనాల ద్వారా అనేక



అనుమతులు లేని ట్రెజరీ హోమ్ పునః నిర్మాణానికి ప్రజా ప్రతినిధులను పిలిచి మాయ చేసిన వైనం

అంశాలను వెలుగులోకి తీసుకొచ్చారు. అందులో ప్రధానమైనదే ట్రెజరీ హోమ్. ఆ తర్వాత ప్రతి నెల లక్షలు దాడుతున్న కమిషన్లు.. ట్రెజరీ కార్యాల యంలో అతి పెత్తనం.. ఉద్యోగాలు ఇప్పిస్తామని అక్రమ వసూలు.. ఈ విధమైన అంశాలను కథనాల రూపంలో పాఠకుల ముందుకు తీసుకు రాగానే వాస్తవాలను జీర్ణించుకోలేక ఆ అధికారులు ఇప్పుడు మరో కోణంలో మేజర్ న్యూస్ పాత్రికేయులను ఎలాంటి ఆధారాలు లేని ఫిర్యాదుల ద్వారా బెదిరించే ప్రయత్నం చేయడం వారి ఆత్మనూన్యతకు.. అవినీతికి అద్దం పడుతోంది. ల

## కలెక్టర్ పేరును బూచిగా చూపుతారా..?

జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనతి కాలంలోనే ఓ ఆనంద్ నిక్కచ్చి సర్వోన్నత అధికారిగా పేరు తెచ్చుకుంటున్నారు. ఇలాంటి సమయంలో తమ స్వార్థ ప్రయోజనాల కోసం ట్రెజరీ విభాగంలో చెయ్యని దాష్టికాలు అంటూ లేని ఆ నలుగురు అధికారులు కలెక్టర్ పేరును బూచిగా చూపడం ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఖజానా గా మారింది.

## సిబ్బందినుంచి సమాధానం కరువు

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 17 ట్రెజరీ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికార సిబ్బంది నుండి ముక్కు పిండి మరి 30 వేల నుండి లక్ష వరకు ఒక్కొక్కరి వద్ద వసూలు చేసిన సొమ్ము తో ఎలాంటి అనుమతులు, రికార్డులు లేని ట్రెజరీ హోమ్ పునరుద్ధరణకు దిగడమే కాకుండా.. ఫంక్షన్ హాల్ ద్వారా వచ్చే అద్దెలను ఎవరబ్బ సొమ్మని కులుకుతూ తిరిగేరని ప్రశ్నిస్తే.. సమా ధానం కరవైంది. వ్యక్తులుగా తప్పులు చేసి.. అసోసియేషన్ ని అడ్డుపెడుతున్న వీర మేతావుల బాగోతం పక్కా ఆధారాలతో వరస కథనాల రూపంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

# ప్రతి గ్రామపంచాయతీలో ఆదాయ వనరులపై అధికారులు అవగాహన పెంచుకోవాలి : ఎంపీడీవో కొండన్న



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో సంబంధిత అధికారులు ఆ పంచాయతీకి సంబంధించిన ఆదాయ వనరులపై తప్పకుండా అవగాహన పెంచుకోవాలని స్థానిక ఎంపీడీవో కొండన్న అధికారులకు సూచించారు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ సచివాలయ ఇబ్బందులకు సర్పంచ్లకు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం లొ భాగంగా మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజ రైనారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం నీటి పన్ను ఇంటి పన్ను ఇవే కాకుండా తమ పంచాయతీకి సొంత వనరులు ఓ ఎస్ ఆర్ విధానం లో ప్రస్తుతం అందిస్తున్న శిక్షణ తరగతులను తప్పకుండా గ్రహించి పంచాయతీ ఆదాయంపై అధికారులు అవగాహన పెంచుకొని గ్రామ అభివృద్ధి పై తోడ్పడాలని అదేవిధంగా ప్రస్తుతం తుఫాన్ వల్ల అన్ని గ్రామాల్లో పరి శుభ్రత పాటించి ప్రజలు రోగాల బారిన పడకుండా గ్రామ ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించాలని సర్పంచులకు అధికారులకు సూచించారు

# కుంటుమారమ్మ కు ప్రత్యేక పూజలు



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో మల్లాపురం గ్రామ సమీపంలో వెలసిన వెలసిన కుంటూ మారమ్మకు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్తీక మాసం సందర్భంగా అమ్మవారికి తెల్లవారు జామున అమ్మవారి విగ్రహానికి జలాభిషేకం తైలాభిషేకం గంగాభిషేకం నిర్వహించి పూలమాలలతో అలంకరించారు అనంతరం పూజలు నిర్వహించే మహా మంగళారతులు అందించి భక్తాదులకు తీర్థప్రసాదాలు వినియోగించారు ఈ సందర్భంగా అమ్మవారికి దర్శించుకునేందుకు కర్ణాటక కు సంబంధించి చుట్టుపక్కల గ్రామాల నుండి బళ్ళారి నగరం నుండి రాయదుర్గం పట్టణం నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

# ఎమ్మెల్యే సురేంద్రబాబును కలిసిన సబ్ రిజిస్టర్ రామ్మోహన్



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే సురేంద్ర బాబును మర్యాదపూర్వకంగా కళ్యాణదుర్గం సబ్ రిజిస్టర్ రామ్మోహన్ మంగళవారం కలిశారు. అనంతరం సబ్ రిజిస్టర్ రామ్మోహన్ తో ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఎలాంటి అవినీతికి తావు లేకుం డా అంకితభావంతో పని చేయాలని, సమయాని కి సబ్ రిజిస్టర్ కార్యాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అంకితభావంతో పనిచేస్తే ఎవరికి మనం సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని, కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, రిజిస్టర్ కార్యాల యంలో ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ, అక్రమాలకు పాల్పడకుండా విధులు నిర్వహించాలని సబ్ రిజిస్టర్ రామ్మోహన్‌కు ఎమ్మెల్యే సూచించారు.

# కెరియర్ పాత్ వేస్ పుస్తకాలు పంపిణీ..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్ష, ఆంధ్రప్రదేశ్ వారు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైన 21 రంగాలకు సంబంధించిన ఉపాది, ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన సమాచారంతో పొందుపరిచిన కెరీర్ పాత్ వేస్ పుస్తకాలను సమగ్ర శిక్ష కార్యాలయానికి అందజేసిన విషయం విధితమే. సదరు పుస్తకాలను సమగ్ర శిక్ష అనంతపురము, అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ టి.శైలజ ఆవిష్కరించి 40 పాఠశాలలకు పంపిణీ చేశారు.

# గ్రామ సచివాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్

**- సచివాలయంలో ఉద్యోగస్తులు లేని వైనం**

**- సచివాలయంలో ఒకే ఒక్కడు - విధుల్లో లేని సిబ్బందిపై చర్యలు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నరసాపురం గ్రామ సచివాలయంను తహసిల్దార్ అనిల్ కుమార్ ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. మధ్యాహ్నం 4:30 సమయంలో సచివాలయంలో ఒక వెల్ఫేర్ అసిస్టెంట్ తప్ప మిగతా ఉద్యోగస్తులు ఎవరు వీధుల్లో లేకపోవడంతో, విధులు లేని సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని, పూర్తి సమయం విధులు నిర్వర్తించాలని, సిబ్బంది విధుల్లో లేకపోతే ఎలాగని వెల్ఫేర్ అసిస్టెంట్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.



# గ్రామ పంచాయతీల్లో స్థిరమైన ఆదాయ వనరులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- శిక్షణ కార్యక్రమంలో డిఎల్‌డివో నాగశివలీల**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల్లో సొంత ఆదాయ వనరులు పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని అనంతపురము డిఎల్‌డివో నాగశివలీల సూచించారు. మంగళవారం అనంతపురము మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల్లో సొంత ఆదాయ వనరుల పెంపుపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం గ్రామపంచాయతీ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్స్ సహాయకులు ఇంజనీరింగ్ సహాయకులకు ప్రారంభమైంది. తొలుత శిక్షణ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు గుజ్జల వరలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా డిఎల్‌డిఏ నాగశివలీల హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో ఆదాయ వనరులు ఏర్పాటు చేసుకోవటానికి ప్రస్తుతం ఉన్న పరిస్థితులను.. కులంకుశంగా వివరించారు. ముఖ్యంగా గ్రామాలల్లో సహజ వనరులను ఉపయోగించుకుని స్థిరమైన ఆదాయ వనరులు ఏర్పాటు చేసుకోవడానికి అనుసరించవలసిన మార్గాల గురించి తెలిపారు. ఈ శిక్షణ టివోటిలుగా ఎంపీడీవో దివాకర్, డిప్యూటి ఎంపీడీవో వెంకటనాయుడు, పంచాయతీ కార్యదర్శులు గోవిందరాజులు, శ్రీధర్ రావు,రాఘవేంద్ర వ్యవహరించారు.

# ఎమ్మెల్యే చొరవతో రూపుమారుతున్న జంబుగుంపల రోడ్డు

**చురుగ్గా సాగుతున్న రోడ్డు పనులు**

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు చొరవతో జంబగుంపల రోడ్డు రూపరేకలు మారుతుంది. ఎమ్మెల్యే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్రాన్ని ఆర్థిక సమస్యలు వెంటాడుతున్న నియోజకవర్గ అభివృద్ధిలో ఆయన పట్టు వదలకుండా విక్రమార్కుడిలా, కేంద్ర, రాష్ట్ర మంత్రిలకు నియోజకవర్గ పరిస్థితులు విన్నవించి సంబంధిత అధికారులతో చర్చించి, మండల కేంద్ర%శీ% నుండి జంబుగుంపల మీదుగా కొలిమిపాళ్యం వరకు బిటి రోడ్డును వేయించడానికి, నాబార్డ్ ద్వారా రెండుకోట్ల రూపాయలతో 6కిలోమీటర్ల రోడ్డు శ్రీకారం చుట్టడంతో ఆయా గ్రామాల ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తిరుమల కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మరి ప్రయాణించాలంటే ప్రయాణికులు భయపడేలా ఉన్న రహదారికి రహదారి నిర్మాణ ప్రారంభం కావడంతో ఆ రహదారి గుండా ప్రయాణం చేసే ప్రజలు హమ్మయ్య ఇన్ని సంవత్సరాలకు రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి అంటూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే మరింత చొరవ తీసుకొని మంచి నాణ్యతతో రోడ్డు మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని ప్రజలు ఆశిస్తున్నారు.

### అనధికారిక మద్యం షాపులపై
# విస్తృత దాడులు !!

**మూడు కేసులు నమోదు!!**

**ప్రజల ఆరోగ్యం కాపాడటమే మా లక్ష్యం !!**

**ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనధికారిక మద్యం విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయి. అనంతపురం ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఈ రోజు ఎక్సైజ్ సిబ్బంది, ఎస్.టి.ఎఫ్. టీమ్ విజయవాడ, అనంతపురం బృందాలు కలిసి విస్తృత దాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో నారాయణపురం గ్రామానికి చెందిన చాకలి నాగేంద్ర నుండి 30 మద్యం బాటిళ్లు, అనంతపురం రూరల్ పంగల్ రోడ్ ప్రాంతానికి చెందిన సాకే నాగలక్ష్మి వద్ద నుండి 34 మద్యం బాటిళ్లు, అలాగే కక్కలపల్లి గ్రామానికి చెందిన బుడగం ముసలప్ప వద్ద నుండి 42 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం మూడు కేసులు నమోదు చేయబడ్డాయి. ఈ సందర్భంగా అనంతపురం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం. సత్యనారాయణ మాట్లాడు తూ... "ప్రజల ఆరోగ్యం, భద్రతను కాపాడటం మా బాధ్యత. ఎవరు అనధికారికంగా మద్యం విక్రయించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు ఎవరూ పాల్పడరాదని హెచ్చరిస్తున్నాం" అని తెలిపారు.

### అవినీతిని అంతమొందిద్దాం, ఆదర్శ ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దాం.. పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్...




**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం సాయంత్రం ఎసిబి ఆధ్వర్యంలో "అవినీతిని అంత మొందిద్దాం, ఆదర్శ ఆంధ్ర ప్రదేశ్‌ను నిర్మిద్దాం, లంచం అడిగినా.. అవినీతికి పాల్పడినా ఎసిబి టోల్ ఫ్రీ నెంబర్ 1064 కి ఫిర్యాదు చేయండి" అనే పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎసిబి ఇన్స్పెక్టర్ లు మోహన్ ప్రసాద్, జయమ్మ, డిపిఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ శివ శంకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### వీరభద్ర స్వామి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తా : ఎమ్మెల్యే

**ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే సురేంద్రబాబు**

**జుంజప్ప స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు**





**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** వీరభద్ర స్వామి ఆలయ నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేస్తానని ఎమ్మెల్యే సురేంద్రబాబు హామీ ఇచ్చారు. రూరల్ పరిధిలోని కొత్తూరు గ్రామంలో జుంజప్ప స్వామిని ఎమ్మెల్యే సురేంద్రబాబు దర్శించుకున్నారు. కులాలకు, మతాలకు పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో ఎమ్మెల్యే సురేంద్రబాబు మమేకమయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో ఎమ్మెల్యే సురేంద్రబాబు గ్రామంలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని, శ్రీరామ్ రెడ్డి నీళ్లు సకాలంలో అందేలా ఏర్పాటు చేస్తానని ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజలందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారి కార్యక్రమాలు చేయడం శుభసూచకం అన్నారు.

### హీరేహాళ్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణాలు
# పూర్తయ్యేది ఎన్నడు?

**గత ఆరు సంవత్సరాలు అవుతున్న బెస్మెంట్ దశలోనే ఆగిపోయిన పాఠశాల నిర్మాణ భవనాలు**

**కూటమి ప్రభుత్వంలోనైనా ముందుకు సాగేనా?**





**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, పులకుర్తి ఉన్నత పాఠశాల, భవన నిర్మాణాలు ఆరేళ్లుగా అర్ధాంతరంగా ఆగిపోయాయి.. ఇక్కడ పాఠశాలలో ఆరు అదనపు గదులు నిర్మాణాలకు 2022-2023 సంవత్సరంలో నాడు- నేడు రెండో విడత కింద ప్రభుత్వం రూ. 78 లక్షలు కేటాయించింది. ఈ పనులు దాదాపు 6 ఏళ్ళు గడుసున్న అర్ధాంతరంగా ఆగిపోయాయి. పాఠశాలలో 6 నుంచి పదో తరగతి వరకు దాదాపుగా 200 మంది విద్యార్థులు ఉన్నారు. మండల కేంద్రంలో విద్యార్థులు పాఠశాలలో దాదాపుగా 1400 మంది విద్యార్థులు ఉన్నారు.. 2020-2021 నాబార్డ్ నిధులు కింద రూ. 1.60 కోట్లు కేటాయించారు... ఇక్కడ మూడు గదులు మాత్రమే వాడుకంలో అందుబాటులో ఉన్నాయి. మండల కేంద్రంలోని 17 గదులు,అందులోనే ఆఫీస్ రూము, స్టోర్, తదితర గదులు మాత్రమే ఉన్నాయి. దీంతో విద్యార్థులకు బోధన కష్టంగా మారింది. ఆరు బయట చెట్ల కిందనే విద్యార్థులకు విద్యను ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. గత నాలుగేళ్ల కావస్తున్న బేస్మెంట్ దశలో ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వంలో అయినా పాఠశాల భవనం నిర్మాణాలు పూర్తయితాయ అనే సందిగ్ధంలో విద్యార్థులు ఉన్నారు. నూతన భవన నిర్మాణాలు పూర్తి చేయాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో నిర్మాణ ముందుకు పోకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు మండల అధికారులకు విద్యార్థులు తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని అర్ధాంతరంగా ఆగిపోయిన పాఠశాల భవన నిర్మాణాలను పూర్తి చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

### అంటువ్యాధులు ప్రబలకుండా
# ప్రత్యేక చర్యలు తీసుకోండి

**వైద్యాధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ.బి.దేవి ఆదేశం**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ.బి.దేవి జిల్లాలో పనిచేయుచున్నటువంటి ప్రాథమిక మరియు పట్టణ వైద్యాధికారులకు మరియు సిబ్బందికి జూమ్, కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగినది. ఇందులో ముఖ్యంగా వైద్యాధికారి మరియు వైద్య సిబ్బంది ప్రజలకు ప్రత్యేకమైన శ్రద్ధతో ఆరోగ్య సేవలు అందించాలని ప్రస్తుతం తుపాన్ ఉన్నందున అంటువ్యాధులు పెరిగే అవకాశం ఉందని అంటువ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలని అలాగే మంచినీటి ట్యాంకులు క్లోరినేషన్ చేయించి ప్రజలకు ఆరోగ్యకరమైన త్రాగునీటిని అందించాలని తెలియజేశారు, వైద్యాధికారులు, సిబ్బంది తప్పక తమ తమ విధులలో పనివేళలకు హాజరుకావాలని ఆదేశించడం జరిగింది. వైద్యాధికారులు, సిబ్బంది అందచేయు సేవల వలన ఆసుపత్రికి వచ్చు పేషెంట్లు సంతృప్తి చెందాలి, ప్రజలలో వైద్య సేవల పట్ల నూటికి నూరు శాతం సంతృప్తి స్థాయిలో ఉండే విధంగా వైద్యాధికారులు మరియు సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. ప్రాథమిక వైద్య కేంద్రాలు వెనుకబడి ఉన్నాయని దీనిపై వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి నూటికి నూరు శాతం సంతృప్తి స్థాయిలో ఉండే విధంగా వైద్యాధికారులు మరియు సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా ప్రతి వైద్యాధికారి తమ కేంద్రమునకు ప్రాథమిక మరియు పట్టణ కేంద్రాలకు వచ్చిన రోగులకు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ నమోదు చేయాలని తెలియచేశారు. ఎవరైనా వైద్యాధికారులు గాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్ గాని విధులలో లేనియెడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధులకు సరిగా హాజరు కాని వైద్యాధికారులకు మెమోలు జారీ చేయడం జరిగినది. తిమ్మంపల్లి, నాగసముద్రం, బొమ్మనహాల్ వైద్యాధికారులకు మెమోలు జారీ చేయడం జరిగినది. ఈ జూమ్ కార్యక్రమంలో డిఎల్‌టివో జయలక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్స్ , డాక్టర్ జి నారాయణస్వామి, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, కే సురేందర్ రెడ్డి డి.ఎస్.ఓ, ఎస్ ఓ మహమ్మద్ రఫీ, డెమో నాగరాజు, సి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ హెచ్‌ఈఓ, ఎపేడెమిక్ సెల్ బలరాం రెడ్డి, సి.వెంకటేష్, డిప్యూటీహెచ్ ఈవో, ఎన్‌హెచ్‌ఎం జరీనా, పాల్గొన్నారు.

### తెల్లవారు జామున
# ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకస్మిక తనిఖీలు

**రెండ వ సర్కిల్ మస్టర్ కార్యాలయానికి వెళ్లి.. కార్మికుల హాజరు శాతం పరిశీలన**

**సర్కిల్ పరిధిలో పారిశుద్ధ్య పరిస్థితి పై ఎమ్మెల్యే అసంతృప్తి**

**పారిశుద్ధ్యం అభివృద్ధిపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక**

**కార్మికులకి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్న ఎమ్మెల్యే**



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్** అనంతపురం నగరంలో పారిశుద్ధ్య సమస్యపై ఇవాళ తెల్లవారు జామున ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకస్మిక తనిఖీలు చేశారు. కోర్టు రోడ్డు లోని రెండవ మస్టర్ కార్యాలయానికి ఆకస్మికంగా వెళ్లారు. అక్కడ కార్మికుల హాజరు శాతాన్ని పరిశీలించారు. అయితే వంద శాతం హాజరు ఉండటం మీద ఆరా తీశారు. నెలరోజుల్లో ఒక్కరు కూడా గైర్హాజరు కాలేదా అంటూ అధికారులను ప్రశ్నించారు. రెండ వ సర్కిల్ పరిధిలో పారిశుద్ధ్య పరిస్థి తి పై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక్కడే ఎందుకు ఫిర్యాదులు వస్తున్నాయని ప్రశ్నిం చారు. సచివాలయ కార్యదర్శులు ఎంతమంది వచ్చారు... వారు ఎక్కడ విధుల్లో ఉన్నారన్నది తెలుసుకున్నారు. ప్రతిరోజు ఉదయం ఫీల్డులో శానిటరీ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన వెంటనే అక్కడ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు విధి నిర్వహణలో అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. సుందర అనంతగా మార్చడానికి ప్రతి, శానిటరీ ఇన్స్పెక్టర్, మేస్త్రీలు, పారిశుద్ధ్య కార్మికులు బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి కౌన్సిలర్ రేష్మ వార్డు పర్యటన



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం పట్టణంలోని 20వ వార్డు ఆసుపత్రి పాలెంలో మంగళవారం కౌన్సిలర్ రేష్మ పర్వీన్ పర్యటించారు. వార్డులో పర్యటిస్తూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజా సమస్య పరిష్కారం, పట్టణాభివృద్ధి లక్ష్యంగా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని తెలిపారు.



## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన కర్ణాటక ఆర్టీఐ కమిషనర్

**లేపాక్షి మేజర్ న్యూస్:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి ఆలయాన్ని కర్ణాటక ఆర్టీఐ కమిషనర్ మమత మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీనివాస్,లక్ష్మి నరసింహ శర్మ ఆమెకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని శిల్పాలు, చిత్రాలు,చరిత్రను తెలుసుకున్నారు. ఆలయంలోని ఏడు పడగల నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణమండపం, నాట్యమండకంలోని శిల్పాలు, తైలవరణ చిత్రాల చరిత్రలను తెలుసుకున్నారు. వేలాడే స్తంభాన్ని చూసి ఆశ్చర్యపోయారు. అనంతరం దుర్గాదేవి వీరభద్రస్వామి లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో డిప్యూటీ తాహసిల్దార్ కుమారస్వామి రెడ్డి, ఆర్టిఐ కమిషనర్ను ఘనంగా సత్కరించారు. అనంతరం లేపాక్షి ఏకశిలా నందిని సందర్శించారు.



## పురం, అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే ఎమ్మెల్యే బాలకృష్ణ ధ్యేయం

### మునిసిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ చాంబర్ నందు 92.5 కోట్ల రూపాయలు విడుదల అయిన సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర మునిసిపల్ అధికారులతో మరియు రివ్యూవ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 92.5 కోట్ల రూపాయలు మంజూరు అయినాయని అన్నీ వార్డులలో పలుచోట్ల నూతన రోడ్లు నూతన కాలువలు అవసరమో మున్సిపల్ పరిధిలోని వార్డు కౌన్సిలర్లతో, వార్డు ఇంచార్జ్ లతో వెళ్లి వాటికి సంబంధించిన ఎస్టిమేట్ లను తయారుచేయవలసినదిగా వార్డుల ఆమెనిటి సెక్రటరీ లకు సూచించారు. నవంబర్ మొదటి వారంలోనే ఈ 92.5 కోట్ల రూపాయలకు సంబంధించిన భూమి పూజ ఎమ్మెల్యే బాలకృష్ణ చేయనున్నారనీ త్వరలోనే హిందూపురం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్ లు, ఎమ్ఈ దస్తగిరి డీఈఈలు వాణి, లోకేష్, మదన్ కుమార్ ఏఈలు జనార్ధన్, శంకర్, సచివాలయం అమినిటి సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.




## రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమించాలని ధర్నా

**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** మండలానికి రెగ్యులర్ తహసీల్దార్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రెగ్యులర్ తాసిల్దార్ ను నియమించాలని మంగళవారం సిపిఎం నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా రెగ్యులర్ తహసీల్దార్ లేని కారణంగా ప్రజలు, ఫిర్యాదుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఉన్నతాధికారులు తహసీల్దార్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. అలాగే అన్ని పంచాయతీలకు విఆర్వోలు నియమించడంతో పాటు, ఖాళీగా ఉన్న ఆర్ ఐ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

## ప్రజా అవసరాలకు ఉపయోగపడే ప్రభుత్వ భూములను పరిరక్షించండి

- అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు, ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేస్తాం
- వడ్డెర కమ్యూనిటీ భవనం నిర్మాణ స్థలాన్ని ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె పరిశీలన



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** నిరుపేదలకు ఉపయోగకరమైన ఇంటి నివాస స్థలాలు తక్షణం గుర్తించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి రెవెన్యూ అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని మామిళ్ళ కుంట్లపల్లి పంచాయతీలో ఉన్న ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూముల తో పాటు గతంలో ప్రభుత్వం పేదలకు కేటాయించిన ఎన్టీఆర్ కాలనీ ప్రాంతాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులతో కలసి మంగళవారం పలు ప్రభుత్వ స్థలాలు పరిశీలించారు. ఖాళీగా ఉన్న స్థలాలను, ఇంకా ఇళ్లు నిర్మించుకోని ఇళ్లను ఎమ్మెల్యే ,మాజీ మంత్రి పరిశీలించారు. ముందుగా వడ్డెర కమ్యూనిటీ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణ పనులకు అడ్డంకులను రెవెన్యూ అధికారుల తో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. వడ్డెర కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు ఎలాంటి అడ్డంకులు లేకుండా రెవెన్యూ అధికారులు సోషల్ వెల్ఫేర్ అధికారులు సమన్వయంతో పనిచేసి పనులు వేగవంతం చేసేలా చూడాలని సూచించారు. అదే విధంగా మహమ్మదాబాద్ క్రాసింగ్ వేమా రెడ్డి పల్లి, కొండకమర్ల జంక్షన్, ఎం కొత్తపల్లి రెవెన్యూ పొలం, ఇనగలూరు పొలంలో ప్రభుత్వ భూములు రెవెన్యూ అధికారులతో కలిసి వారు పరిశీలించారు. ప్రభుత్వ భూములను ప్రజా అవసరాల కోసం ఉపయోగపడేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఎన్టీఆర్ విగ్రహంతో పాటు వడ్డే ఓబన్న, శ్రీకృష్ణదేవరాయలు, యోగి వేమన తదితర విగ్రహాల ఏర్పాటు కు తదితర ప్రాంతాల్లో స్థలాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా అవసరాల కోసం ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని సంరక్షించాలని కొన్ని రెవెన్యూ అధికారులకు సూచించారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కంచె ఏర్పాటు చేసి వాటిని ప్రజా అవసరాల కోసం ఉపయోగ పడేలా చూడాలని కోరారు. త్వరలో ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలాలు , నూతన ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేస్తుందని,ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు. కొన్ని ప్రభుత్వ భవనాలు గుర్తించిన ఈ ప్రభుత్వ భూముల్లో నిర్మించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కూటమి పార్టీల నాయకులు మండల కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర, మాజీ జడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, ఓడిసి ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు నిజాం, కంచి సురేష్, మస్తానమ్మ, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### పుట్టపర్తి నియోజవర్గ అభివృద్ధికి రూ.30 కోట్లు విడుదల చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ : పూల శివప్రసాద్



**బుక్కపట్నం మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి ఉత్సవాలలో భాగంగా మేనేజింగ్ ట్రస్టీ శ్రీ రత్నాకర్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారిని కలసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి పంచాయతీరాజ్ శాఖ నుండి ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు 30 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. శతజయంతి ఉత్సవాలలో భాగంగా దేశ విదేశాల నుండి తరలివచ్చే లక్షలాది బాబా వారి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా నూతన రోడ్లు ఏర్పాటుకు మరియు రోడ్ల మరమ్మత్తులు గాను పంచాయతీరాజ్ శాఖ నుండి విడుదల చేయడం ఆనందనీయం. పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరపున, శ్రీ సత్య సాయి బాబా వారి భక్తుల తరపున ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి పుట్టపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## మొంథా తుఫాన్ పై ఈఓఆర్డి రాజశేఖర్ ప్రజలకు అవగాహన



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఈ ఓ ఆర్ డి రాజశేఖర్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిన్న పిల్లలు వీధులు బయట వదలరాదని, వంకలు వాగులు సైడ్ నీరు ఉంటాయి కావున పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.పాతబడి ఇండ్లను జాగ్రత్తగా పరుచు కోవాలని యు ఆర్ డి రాజశేఖర్ తెలియజేశారు.కురుస్తున్న మొంథా తుఫాన్ గురించి అవగాహన కల్పించిన ఈఓఆర్డి అమడగూరు స్థానిక బస్టాండ్ పరిధిలో ఉన్న ప్రధాన బజార్లలో మంగళవారం నాడు ఈ ఓ ఆర్ డి రాజశేఖర్ గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షం గురించి, రాబోయే వర్షపాతం గురించి ముఖ్యంగా మొంథా తుఫాన్ వల్ల ప్రజలకు అవగాహన కలిగిస్తూ ఎంపీడీవో కార్యాలయంలో హెల్ప్ లైన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని ఎవరికైనా ఇండ్లు డ్యామేజ్ అయితే వెంటనే ఎంపీడీవో ఆఫీస్ కు తెలపాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మమత, చంద్రశేఖర, పారిశుద్ధ కార్మికులు, ప్రజలు, పాల్గొన్నారు.

## సోమందేపల్లిలో కేటుగాళ్ల సవ్వడి

◆ రూ.500 దొంగ నోట్లతో వ్యాపారుల బెంబేలు ◆ తస్మాత్ జాగ్రత్త



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో రూ. 500 దొంగ నోట్ల చెలామణి జరుగుతోంది. ప్రతివారం గురువారం జరిగే వారపు సంతలో రైతులకు, ముసలి వారు, వ్యాపారస్తులకు కేటుగాళ్లు 500 రూపాయల దొంగ నోట్లతో టోకరా వేస్తున్నారు. గ్రామంలోని ఓ వైన్స్ షాపులో రాత్రిపూట,రద్దీగా ఉండే సమయంలో మూడు 500 రూపాయల దొంగ నోట్లను గుర్తించారు. ఆ 500 నోట్లు నకిలీ అని షాపు వారు గ్రహించే లోపే ఆ కేటుగాళ్లు సరుకు తీసుకొని ఉడాయించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దొంగ నోట్లు ఎవరైనా మార్చడానికి ప్రయత్నిస్తే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. నిత్యం రద్దీగా ఉండే హెూటల్లు, షాపుల వద్ద కూడా ఈ దొంగ నోట్ల మార్పిడి జరగవచ్చని మండల ప్రజలు పేర్కొంటున్నారు. ప్రజలందరూ 500 నోట్లను పరీక్షించి ఆపై స్వీకరించాలి.. లేనిపక్షంలో మీరు మోసపోవడం ఖాయం గా మారింది. తస్మా స్ జాగ్రత్త గా ఉండాలి.

## సింగిల్ విండో సొసైటీకి 280యూరియా బస్తాలు, 300 టార్పాలిన్ సీట్లు సరఫరా

**అగళి మేజర్ న్యూస్:** అగళి సింగిల్ విండో సొసైటీ కార్యాలయానికి 280 యూరియా బస్తాలు,300 టార్పాలిన్ సీట్లు స్టాక్ వచ్చినట్లు సింగిల్ విండో సొసైటీ డైరెక్టర్ పి. శివప్ప తెలిపారు. రైతులకు ఒక బస్తా యూరియాను 280 రూపాయలతో పంపిణీ చేయబడునని శివప్ప తెలిపారు. అదేవిధంగా 30ఐ18 పొడవు వెడల్పు గల కొలతలతో వచ్చిన 300 టార్పాలిన్ సీట్లను ఒక్కో సీటును సబ్సిడీతో రూ. 1900 దరతో విక్రయించనున్నట్లు శివప్ప తెలిపారు. కావున మండలంలోని ఆసక్తి కలిగిన రైతులు తమకు అవసరమైన ఎరువులు,టార్పలిన్ సీట్ కోసం సింగిల్ విండో కార్యాలయానికి వెళ్లి తమ ఆధార్ కార్డు పాసుపుస్తకాలతో వచ్చి కొనుగోలు చేయాల్సి ఉంటుందని డైరెక్టర్ శివప్ప తెలిపారు.



# విద్యాసంస్థల సమన్వయంతో ఐక్యతా యాత్ర

**- విజయవంతం చేయాలని హరీష్ బాబు పిలుపు**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: భారతదేశ ఉక్కుమనిషి, జాతీయ ఐక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఐక్యతా యాత్ర కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో ధర్మవరం పట్టణంలో కూడా జాతీయ ఐక్యతకు సంకేతంగా ఐక్యతా యాత్రను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రధాన అతిథిగా పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో, మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో హరీష్ బాబు మాట్లాడుతూ ం సర్దార్ వల్లభభాయి పటేల్ గారు భారతదేశాన్ని ఏకతా బంధంతో కట్టిపడేసిన మహానేత. ఆయన జయంతి సంద ర్భంగా దేశవ్యాప్తంగా జరగబోయే ఐక్యతా యాత్ర రాజకీయాలకు అతీతమైన జాతీయ కార్యక్రమం. ధర్మవరం పట్టణంలో జరగబోయే ఈ యాత్రలో ప్రతి ఒక్కరూ ం విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగు లు, వ్యాపారవేత్తలు, సామాజిక సంస్థలు ం అందరూ ఐకమత్యంతో పాల్గొని దేశభక్తి భావనను ప్రదర్శించాలి, అన్నారు. హరీష్ బాబు ఈ సందర్భంగా ప్రతి విద్యాసంస్థలో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించాలని, యువతలో దేశభక్తి మరియు ఐక్యతా స్ఫూర్తిని పెంపొందించేలా చేయాలని సూచించారు.

# గ్రామ పంచాయతీల ఆదాయ వనరులపై అవగాహన

**. ఎంపీడీవో సాయి మనోహర్**




ధర్మవరం రూరల్ మేజర్‌న్యూస్ మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులపాటు జరగనున్న మండల స్థాయి "స్వంత ఆదాయ వనరులుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మొదటి రోజున ఈ శిక్షణ కార్యక్రమానికి డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ జనార్ధన్ రావు, ఉప మండల అభివృద్ధి అధికారి వెంకటేష్, పరిపాలనా అధికారి అబ్దుల్ నబీ హాజరయ్యారు అని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ అభివృద్ధి అధికారులు , డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పూర్తి అవగాహన దిశలో శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఈ అభివృద్ధి కార్యక్రమాలతో అనుసంధానం చేయడం ద్వారా గ్రామ స్థాయి అభివృద్ధిని మరింత వేగవంతం చేయవచ్చని అధికారులు సూచించారు.

# టీడీపీ కార్యకర్త మృతి..

**-టీడీపీ శ్రేణుల ఆర్థిక సాయం**



గోరంట్ల, మేజర్ న్యూస్ : మండలంలోని మల్లా పల్లి గ్రామానికి చెందిన ఆర్యవైశ్య నాయకులు, టీడీపీ కార్యకర్త నారా యణ మూర్తి అనారో గ్యంతో మృతి చెందా రు. విషయం తెలుసుకున్న టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి, యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి దేవా నరసింహప్ప యాదవ్ మరియు మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి లు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్ ఖాన్, చాంద్ భాషా, ఋషబ దేవుడు, నరేష్, జయతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్భవతులకు అన్నదానం



రొద్దం, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్య పరీక్షలకు వచ్చిన గర్భవతులకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పౌష్టికాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గర్భవతులు మంత్రికి కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సోమశేఖర్, రవికుమార్, ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ తిరుమణి కిష్టప్ప, మాజీ ఎంపీటీసీ కురువ చెన్నకేశవులు, చంద్రశేఖర్, చాకలి ఉమాశంకర్, డీలర్ల సంఘం అధ్యక్షుడు పైగేరి సిద్దన్న, మేజర్ పంచాయతీ కన్వీనర్ వాల్మీకి చిరంజీవి, లింగప్ప, నాగార్జున, ఆరోగ్య సిబ్బంది, పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్ది ప్రజలను కాపాడుదాం



**పామిడి, మేజర్ న్యూస్** : డ్రగ్స్ అనేది మనిషి మారణ హెూమగుండం లాంటిదని, వాటిని రూపుమాపి డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్ది ప్రజలను కాపాడుదాం అని డ్రగ్స్ ఏడి వీర కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం ఏర్పాటు చేసిన మెడికల్ షాపుల యజమానుల అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంజాయి నల్లమందు లాంటివి తగ్గుముఖం పట్టాయని, నూతనంగా లిక్విడ్ స్పిరిట్ రూపంలో డ్రగ్స్ మాఫియా దందా సాగుతోందన్నారు. వీటి అమ్మకాలు మెడికల్ షాపుల యజమానులకు అవగాహనలతో కూడిన హెచ్చరికలు కౌన్సిలింగ్ నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ ఏడి వీర కుమార్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు అశోక్ రెడ్డి, మాధవి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ జైపాల్ రెడ్డి, సీఐ యుగంధర్ రెడ్డి, ఈగల్ ఎస్సై హనుమంతు, పోలీస్ సిబ్బంది, పట్టణంలోని మెడికల్ షాపుల యజమానులు పాల్గొన్నారు.

# తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున**



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : మొ%శీ%థా తుఫాన్ వల్ల రాష్ట్ర వ్యాప్తంగా భారీ అతి భారీ వర్షాలు కురుస్తుండడంతో మన హిందూపురం ప్రాంతంలో కూడా భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లి కార్జున ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో క్రింది తెలిపి న టోల్ ఫ్రీ నెంబర్ 9959062121కు సంప్రదించాలని ఆయన కోరారు.

# విద్యార్థులకు విద్యుత్‌పై అవగాహన కార్యక్రమం




**అనంతపురం, మేజర్ న్యూస్**,శ్రీ సత్యసాయి జిల్లా, హిందూపురం మండలం, ముదిరెడ్డిపల్లి గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ పాఠశాలలో పి ఎం ఎస్ ఎస్ వై పథకం కింద నియ మితులైన వృత్తి విద్య ఉపాధ్యాయులు ఏ.రవికుమార్ విద్యార్థుల కోసం విద్యుత్ సరఫరాపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు హిందూపురంలోని 33/11 కె.వి సబ్‌స్టేషన్ ను సందర్శించి, ఏ.ఈ లక్ష్మీకాంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ట్రాన్స్ఫార్మర్ పనితీరు, సరఫరా విధానం, బ్రేకర్ల వినియోగం, విద్యుత్ మోటార్ ఉపయోగాలు, ఎలక్ట్రికల్ పరికరాల వినియోగంపై విలువైన సమాచారం పొందారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు హెచ్. సుధామణి మాట్లాడుతూ, "ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులలో సాంకేతిక జ్ఞానాన్ని పెంపొందించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేర్చుతాయి" అని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే. శేషారెడ్డి, శ్రీధర్ మూర్తి, బాబు, నరసింహులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్.**



ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్ : జిల్లా స్థాయి పోటీలకు పట్టణం లోని రుషి విద్యాలయ పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థాయి ఎస్జీఎఫ్ ఆటల పోటీలలో జిల్లా సాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. మండల స్థాయిలో యోగా చేస్తూ కోకో ఆటల పోటీలు నిర్వహించగా, మా విద్యార్థులు ప్రతిభ కనబరచడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు క్రీడల యొక్క ప్రాముఖ్యతను కూడా వివరించడం జరిగిందని తెలిపారు చదువుతోపాటు ఆటలు ఆడటం వల్ల వచ్చే ఆరోగ్య ప్రయోజనాలు కూడా వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి ,ఏవో రంగారెడ్డి, పి ఈ టి గణేష్, ముత్తు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తోటి విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు ఎంపికైన వారికి తెలియజేశారు.

# బకాయిలు చెల్లించుకునే విధంగా కృషి చేయండి.

**గ్రంథాలయ శాఖ ముఖ్య కార్యదర్శి రమా**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ గ్రంథాలయ సెస్ బకాయిలు చెల్లించుకునే విధంగా కృషి చేయాలని గ్రంథాలయ శాఖ ముఖ్య కార్యదర్శి పి.రమా తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌరశాక గ్రంథాలయాన్ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠకులకు కావలసిన పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, స్టడీ మెటీరియల్ అన్ని కూడా సమకూర్చుకోవాలని, వీలైతే దాతలు ద్వారా మరిన్ని పుస్తకాలను సేకరించే విధంగా ప్రయత్నం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి, సిబ్బంది రాము, గంగాధర్, ముకుంద, రమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతే దేశాభివృద్ధికి మార్గదర్శకం

**ఎస్సై సుధాకర్ యాదవ్**



రామగిరి మేజర్ న్యూస్: నేటి యువతే రేపు దేశాభివృద్ధికి మార్గదర్శకాలు అని రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ యాదవ్ ఇటీవల జరుగుతున్న నేరాల గురించి, క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను గూర్చి, సమాజంలో విద్యార్థుల యొక్క బాధ్యతలను గూర్చి , సమాజంలో యువత ప్రవర్తన ఎలా ఉండాలనే దాని గురించి విద్యార్థులకు సూచనలు చేశారు. సామాజిక మాధ్యమాలలో జరిగే విషయాలకు దూరంగా ఉండాలని విద్యార్థులు చదువు పైనే దృష్టి పెట్టి ఉన్నత విలువలను, ఉన్నత వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. అలాగే యువత సమాజంలో ఒక బాధ్యత గల వ్యక్తిగా ప్రవర్తించాలని ఎస్సై సుధాకర్ యాదవ్ విద్యార్థులకు సూచించారు.

# ఇంటింటికి చెత్త సేకరణ పై ప్రత్యేక దృష్టి సారించండి

**- జిల్లా పరిషత్ అధికారి శివశంకర్**



రాప్తాడు మేజర్ న్యూస్ :మండల పరిధిలోని బొమ్మపర్తి గ్రామంలో పంచాయతీ సిబ్బంది ఇంటింటికి చెత్త సేకరిస్తున్న కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ అధికారి శివశంకర్ ఎంపీడీవో విజయలక్ష్మిలు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శివ శంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా పంచాయతీ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ అధికారులు పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామపంచాయతీలో మౌలిక వసతులు కల్పించాలన్నారు . చెత్త నుండి సంపద తయారీ విధానం పై అధికారులు పర్యవేక్షించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించకుండా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అశోక్ బాబు, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ జాన్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .



## గ్రామాల అభివృద్ధి నిధులు సమకూర్చుట పై శిక్షణ తరగతులు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధి నిధులు సమకూర్చుట తదితర అంశాలపై మంగళవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీడీవో గంధం శ్రీనివాసులు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర విభాగాల సిబ్బంది హాజరయ్యారు. సందర్భం గానే శిక్షణా తరగతులు శిక్షణ పొందిన సోనియా పంచాయతీ అభివృద్ధి నిధులు సమకూర్చుట తదితర అంశాలపై క్షుణ్ణంగా సర్పంచులకు, ఆయా శాఖల అధికారులకు వివరించారు. ప్రస్తుతం పంచాయతీల అభివృద్ధి నిధులు ఏ విధంగా వనరులు సమకూర్చుకొని పంచాయతీల అభివృద్ధిపై పరుగులు తీసే విధంగా కృషి చేసినప్పుడు అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అమర్నాథ్ రెడ్డి, ఏవో శ్రీనివాస్ రెడ్డి, లోకనాథ్ రెడ్డి, సర్పంచులు భారతి, ప్రభాకర్ రెడ్డి, సరస్వతి, రెడ్డమ్మ, లింగమూర్తి, బొజ్జ నాయక్, కుళ్లాయప్ప, ప్రసాద్, కార్యదర్శులు త్రివేణి, జనార్దన్ రెడ్డి, సూర్య చంద్ర రెడ్డి, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ జడ్పీ చైర్మన్ రెడ్డప్ప రెడ్డి పార్థివ దేహానికి ఎమ్మెల్యే కందికుంట నివాళులు

**తనకల్లు, మేజర్ న్యూస్:** తనకల్లు మండలం లోని పరాకూవాండ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ దేశాయి రెడ్డప్ప రెడ్డి (87) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మంగళవారం పరాకూవాండ్లపల్లి గ్రామానికి చేరుకొని దేశాయి రెడ్డప్ప రెడ్డి పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఎమ్మెల్యేతో పాటు మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, తెలుగు యువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్, శోభారాణి, వార్డు సభ్యులు దామోదర, దస్తగిరి, వంశీ, నాగిరెడ్డి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



## ఈ రోడ్డుకు మోక్షమెన్నడు?

**కదిరిటౌన్, మేజర్‌న్యూస్ :** కదిరిరూరల్ పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి పంచాయతీ పారిశ్రామిక వాడ నుండి గొడ్డువెలగలకు వెళ్లే మట్టి రహదారికి మోక్షమెన్నడు కలుగుతుందోనని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. పారిశ్రామిక వాడ నుండి దాదాపు ఒకటిన్నర కిలో మీటర్ మేర రోడ్డంతా గుంతల మయంగా మారింది. అడుగు తీసి, అడుగు వేస్తే గోతిలోకే వేయాల్సిన దుస్థితి నెలకొంది. ఈ దారి గుండానే కుమ్మరవాండ్లపల్లి,గొడ్డువెలగల పంచాయతీలకు వెళ్లే ప్రధాన రహదారి. ఎక్కడో మారుమూల గ్రామాలకు సైతం తారు రోడ్డు వేయడం జరుగుతోందని, కానీ ఈ రోడ్డుకు మోక్షం లభించలేదని వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. ప్రస్తుతం తుఫాన్ కురిసిన వర్షానికి గోతులన్నీ నీటితో నిండగా ద్విచక్ర, ఆటో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, పాలకులు స్పందించి తారు రోడ్డు వేయకపోయినా కనీసం గుంతలకు మట్టిని తోలి, రోడ్డుపై గుంతలు లేకుండా చూడాలని గొడ్డువెలగల పంచాయతీలోని ప్రజలు కోరుతున్నారు.

# అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- తహసీల్దార్ నారాయణస్వామి
- యోగివేమన రిజర్వాయర్ నుంచి నీటి విడుదల



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** ప్రస్తుతం తుఫాన్ పరిస్థితి కారణంగా భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నందున, ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించ కుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, నదీ పరివాహక ప్రాంతాలు, ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసినట్లు తాసిల్దార్ నారాయణ స్వామి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం అడవి బ్రాహ్మణపల్లి సమీపానగల యోగి వేమన రిజర్వాయర్ ను మంగళవారం ముదిగుబ్బ పట్టణ సీఐ శివ రాముడు తో కలిసి సందర్శించారు. ముందు జాగ్రత్త చర్యలు, నీటి ప్రవాహం, నీటి విడుదల, రిజర్వాయర్ భద్రతల గురించి అధికారుల తో చర్చించడం జరిగిందన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటి కారణంగా రిజర్వాయర్ నీటి మట్టం పూర్తి స్థాయికి చేరుకోవడం, తుఫాను కారణంగా రానున్న రోజుల్లో అధికంగా వరద నీరు వచ్చే అవకాశం ఉన్నందున, రిజర్వాయర్ సామర్థ్యానికి మించి నీరు చేరే అవకాశం ఏర్పడడం వలన మంగళవారం మధ్యాహ్నం నుండి దిగువ ప్రాంతాలకు నీటిని విడుదల చేయడం జరిగిందని అన్నారు, యువ ప్రాంత ప్రజల ఇబ్బం దులు పడకుండా నీటి విడుదల గురించి ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు.రిజర్వాయర్,దిగువ ప్రాంతాల భద్రత మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి మరుసటి రోజు ఉదయం ఐదు గంటల వరకు రిజర్వాయర్ గేట్ల ద్వారా నీటిని విడుదల చేయడం జరుగుతుందని, నక్కలపల్లి, దొరిగల్లు, ఇందుకూరు, నాగుల గుబ్బల, అడవి బ్రాహ్మణపల్లి, దొరిగల్లు బీసీ కాలనీ, మర్తాడు, కొడవండ్ల పల్లి, బండ్లపల్లి గ్రామాల రైతులు, ప్రజలు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, పశు వులను, వ్యవసాయ మోటార్లు ఎగువ ప్రాంతాలకు తరలించాలని రెవెన్యూ, పోలీసుల సహకారంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు వై వి ఆర్ రిజర్వాయర్ ఏఈ కృష్ణకుమార్, డీఈఈ రాజన్న తెలిపారు.

## పంచాయతీలలో కోటిసంతకాల సేకరణ కార్యక్రమం



**సోమందేపల్లి,మేజర్ న్యూస్:** వై.యస్ఆర్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి సూచనల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్య క్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ ఉషాశ్రీచరణ్ ఆదేశాల మేరకు మంగళవారం పెనుకొండ నియోజ కవర్గం సోమందేపల్లి మండలానికి చెందిన చెందిన చాలాకూరు గ్రామపంచాయతీ, కేతగానిచెరువు,నడింపల్లి గ్రామపంచాయ తీలలో కన్వీనర్ గజేం ద్ర ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీక రణకు వ్యతిరేకంగా ప్రజా మద్దతు కోరు తూ కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు ,ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పథకాల అమలుతో ప్రజలు హర్షం

### మండల బీసీ అధ్యక్షులు కదిరిసాని దేవేంద్ర గౌడ్



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా సంరక్షణ, రాష్ట్ర అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని టిడిపి నాయకులు మండల బీసీ అధ్యక్షులు కదిరి సాని దేవేంద్ర గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం ఎనలేని కృషి చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే అన్ని సామాజిక వర్గాలకు అండగా ఉంటూ ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వా న్నిదన్నారు. కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. రైతన్నకు అండగా రైతు భరోసా, ఇచ్చిన హామీ మేరకు పెంచిన పించన్ల పంపిణీ, ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా, మహిళా సంఘాల ద్వారా ఆర్థికంగా బలపరచడం, ఇచ్చిన హామీ మేరకు డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, ఏ ఒక్కరూ ఆర్థిక లేమి కారణంగా చదువుకు దూరం కాకూడదనే గొప్ప సంకల్పంతో చదువుకుంటున్న విద్యార్థి నీయులకు అండగా తల్లికి వందనం, వంటి పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చెరగ ని ముద్ర వేసుకున్నారని, ప్రతి గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మంచిని తెలియజేయాలని పిలుపునిచ్చారు.

## అడవుల రక్షణ.. వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహన



**తలుపుల, మేజర్ న్యూస్:** మండలంలోని వేపమానిపేట గ్రామ ఎంపీపీ స్కూల్ నందు అటవీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కార్తీక మాసోత్సవాల లో భాగంగా విద్యార్థులకు "అడవుల రక్షణ – వన్యప్రాణుల సంరక్షణ " అనే అంశం పై అవగాహన కల్పించారు. కుర్లీ ఇన్చార్జి సెక్షన్ ఆఫీసర్ ప్రదీప్ మాట్లాడుతూ మానవుని దైనందిన జీవితంలో అడవులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో ప్రభావం చూపుతున్నాయని, భావితరాల భవిష్యత్తు కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తన ప్రసంగంలో పేర్కొన్నారు. తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చలపతి మాట్లాడుతూ కార్తీక మాసంలో వన మహోత్సవం సందర్భంగా అటవీశాఖ వారు విద్యార్థులకు అడవులపై అవగాహన , మొక్కల సంరక్షణ గురించి తెలపడం చాలా సంతోషమని, ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి, దానిని దత్తత తీసుకున్నప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని, వారిని ప్రోత్సహించడంతో పాటు మొక్కల పెంపకంపై అవగాహన కల్పించి నందులకు అటవీశాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, రాయసం హరి ప్రసాద్, నరసింహమూర్తి,రాజేశ్వరి,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంస్య పతకంతో మెరిసిన విద్యార్థి

**కదిరి ,మేజర్ న్యూస్ :** కుడో నేషనల్ గేమ్స్ లో తలుపుల మండల వాసి కాంస్య పతకం సూరత్ నందు నేషనల్ గేమ్స్ కుడో నేషనల్ గేమ్స్ నందు హరి ఫిజికల్ డైరెక్టర్ జిల్లా కుడో ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో తలుపుల మండల వాసి రిటైర్డ్ టీచర్ ఉపాధ్యాయుడు జాఫర్ వలి మనవడు షరీఫ్ భాష కుమారుడు ఫారాజ్ అండర్ 14 ఇయర్స్ విభాగంలో సూరత్ నందు జరిగిన నేషనల్ గేమ్స్ నందు రాష్ట్రం తరఫున పాల్గొని కాంస్య పతకం సాధించాడు. ఫిజికల్ డైరెక్టర్ హరి కృషి ఫలితం నేషనల్ గేమ్స్ నందు పతకం సాధించినట్లు పేర్కొన్నారు.

## రైతు సోదరులు అప్రమత్తంగా ఉండాలి

**నల్లమాడ, మేజర్ న్యూస్:** మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కారణంగా పంటలకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాలని మండలాధికారుల పేర్కొన్నారు. మండలంలో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అంతేకాకుండా గ్రామాల్లోని పాత మిద్దెలు, విద్యుత్ స్తంభాలు, పొలాల్లోని బోరు మోటర్ల వద్ద ఉండవద్దని సూచించారు. వర్షాలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

సూర్య
బుధవారం
॥ 29 అక్టోబర్ 2025 ॥
www.suryaa.com
ANANTAPURAMU PUTTAPARTHI
అనంతపురము శ్రీ సత్యసాయి

# ప్రజల భద్రతతో పాటు వారి ప్రాణాలను నిలబెట్టడం మా కర్తవ్యం

జిల్లా ఎస్పీ.జగదీష్

**పోలీసు అమర వీరుల త్యాగాల స్ఫూర్తితో రక్తదానం చేసిన జిల్లా ఎస్పీ .**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.ప్రజల భద్రత, రక్షణలతో పాటు ప్రాణాలను నిలబెట్టడం మా కర్తవ్యమని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో జిల్లా ఎస్పీ గారు రక్తదానం చేశారు. పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా ఈరోజు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని షాదీఖానాలో రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా ఎస్పీ గారు రక్తదానం చేశారు. అనంతరం మాట్లాడారు. పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు చేపట్టామన్నారు. రక్తదానం చేయడం అంటే ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి పునర్జన్మ కల్పించడమేనని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు, ప్రసవాలు, ఆపరేషన్ల సమయంలో రక్తం పాత్ర కీలకం అవుతుందన్నారు. అలాంటి ఆపద సమయంలో మానవత్వంతో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడటం అదృష్టంగా భావించాలన్నారు. ఈనేపథ్యంలో రక్తదానం చేయడంపై ప్రజలకు అవగాహన కల్గించాలన్నారు. జిల్లా ఎస్పీతో సి.ఐ లు ధరణీకిశోర్ , క్రాంతికుమార్ ,



వెంకటేశ్వర్లు, రాజేంద్రనాథ్ యాదవ్... ఆర్ ఐ లు పవన్ కుమార్, మధు, ఎస్సై , రుష్యేంద్రబాబు, ఆర్ ఎస్ ఐ మగ్బుల్ లు రక్తదానం చేశారు. ఈరోజు మొత్తం 200 రక్తదానం చేశారు. జిల్లా సర్వజన ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకు సిబ్బంది, డాక్టర్లు దాతలు నుండీ రక్తం స్వీకరించారు.జిల్లా ఎస్పీ గారు రక్తదానము. చేశారు అంతేకాకుండా ఆయన అందరికి ఆదర్శంగా నిలిచారు.

# నిండు కుండలా కళకళలాడుతున్న భైరవానితిప్ప ప్రాజెక్టు





**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:**రాయదుర్గం కళ్యాణ దుర్గం నియోజకవర్గం రైతులకు మధ్యతరహా ప్రాజెక్టుల్లో ఒకటైన భైరవానితిప్ప (బీటీ పీ) ప్రాజెక్టు జంకళ సంతరించుకుంది. కర్ణాటక రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో సమృద్ధిగా కురిసే ప్రాజెక్ట్ కు వరద నీరు పరుగులెత్తుతూ వరద నీరు వేదావన హగరి పరవళ్లు తొక్కింది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1653.35ె ౦తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు రైతుల్లో కళ్ళల్లో సంతోషం చెప్పలేనిది 12 వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు నీటిని అందించేందుకు రెండు టిఎంసి లు గల సామర్థ్యాన్ని బిటిపి ప్రాజెక్టు కలిగి ఉంది ప్రస్తుతం ఎగువ నుంచి వస్తున్న నీరు ప్రాజెక్టు లో 1653.35 అడుగుల నీరు చేరాయి నాలుగు స్పిల్ వే గేట్లు ద్వారా 5,6,7,8 వ గేట్లు ద్వారా ఒక్క అడుగు మేర 4380 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు మంగళవారం సాయంత్రం 4100 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు లోకి చేరుతున్నాయి. డి ఈ గీతాలక్ష్మి,ఏఈ హరీష్ తెలిపారు.అయితే భైరవానితివు ప్రాజెక్టుకు సందర్శకులు ఎక్కువ వస్తున్నందున పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు బ్రహ్మ సముద్రం మండల వరిధిలోని ఉన్నటువంటి గ్రామాలకు వెళ్ళాల్సిన వాహనాల రాకపోకలను ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు రెవెన్యూ అధికారులు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు భైరవానితిప్ప ప్రాజెక్టు లోకి చేరుతున్న నీరు వేగంగా చేరుకోవడం తో వేదావతి హగరి పరివాహక ప్రాంతాల్లో ఉన్నటువంటి గ్రామాలలో ప్రమాదపు హెచ్చరికలు జారీ చేసారు ఆయా గ్రామాలలో నది ఒడ్డున చేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

# ఎస్సీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- రాష్ట్ర శాసనసభ కమిటీ అధ్యక్షులు కుమార్ రాజా వర్ల**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** :ఎస్సీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ అధ్యక్షులు కుమార్ రాజా వర్ల స్పష్టం చేశారు.అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో మంగళవారం షెడ్యూల్డ్ కులాల సంక్షేమము కోసం ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ లతో కలిసి ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ అధ్యక్షులు కుమార్ రాజా వర్ల కమిటీ సభ్యులు కావలి గ్రీష్మ ప్రసాద్, ఎమ్మెస్ రాజు, విజయ్ కుమార్ బి.ఎన్, రోషన్ కుమార్ సొంగ, తదితరులు పాల్గొన్నారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, జిల్లా కలెక్టర్, ఎస్పీలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా శాసనసభ కమిటీ అధ్యక్షులు కుమార్ రాజా వర్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే అనంతపురం జిల్లాలో పర్యటించి షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రజలు , షెడ్యూల్డ్ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు మరియు కార్యకర్తలు ఇచ్చే వినతి పత్రాలు స్వీకరించడం జరిగిందని, వాటిని మినిట్స్ రూపంలో రికార్డ్ చేసి శాసనసభకు అందజేస్తామన్నారు . ఎస్సీల అభివృద్ధి కోసం 20,000 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించడం జరిగిందని, ఎస్సీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఎస్సీల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు. అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు పునరావాసం కల్పించడం, ఆర్థికంగా ఆదుకోవడం లాంటి చర్యలను సీరియస్ గా తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎస్సీల అభివృద్ధి కోసం బాగా పనిచేస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను అభినందించారు. అనంతరం పాత్రికేయలతో మాట్లాడుతూ క్షేత్రస్థాయి పర్యటనలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలకు, సమావేశంనకు సంబంధించిన నివేదికను శాసనసభకు అందజేస్తామన్నారు. కమిటీ సభ్యులు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల వారి రక్షణ కోసం ఏర్పాటు చేసిన అట్రాసిటీ చట్టం లక్ష్యం నెరవేరేలా పోలీసులు పనిచేయాలన్నారు. మూడు నెలల తర్వాత శాసనసభ కమిటీ ఇక్కడికి మళ్లీ రావడం జరుగుతుందని, ఆలోపు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కమిటీ సభ్యులు కావలి గ్రీష్మ ప్రసాద్ విజయ్ కుమార్ బి.ఎన్ మాట్లాడుతూ కొందరు షెడ్యూల్డ్ కులాల ప్రజలు తమ దాకా కొన్ని సమస్యలు తీసుకువస్తారని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా



కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా శాఖల పరిధిలో షెడ్యూల్డ్ కులాలకు సంక్షేమ పథకాల కింద లబ్ధి చేకూర్చేందుకు, అట్రాసిటీ కేసుల కింద బాధితులకు ఆర్థిక సహాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు న్యాయం జరిగేలా అన్ని చర్యలు చేపడతామన్నారు. సోషల్ వెల్ఫేర్ జెడి ఖుష్బూ కొఠారి సాంఘిక సంక్షేమ శాఖలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఎస్సీ సబ్ ప్లాన్ గురించి పూర్తిస్థాయిలో వివరించారు. పలువురు జిల్లా అధికారులు వారి శాఖ నుండి ఎస్సీల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలు రోస్టర్ అంశాలు కమిటీకి వివరించారు. అనంతరం శాసనసభ కమిటీ అధ్యక్షులు, సభ్యులను, జిల్లా కలెక్టర్, ఎస్పీ, సోషల్ వెల్ఫేర్ జెడిలు శాలువా కప్పి సముచితంగా సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలను శాసనసభ కమిటీ అధ్యక్షులు, సభ్యులు సన్మానించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఆర్డీఓలు వసంతబాబు, కేశవనాయుడు, శ్రీనివాస్, డిఎస్పీలు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రవికృష్ణ, శ్రీనివాస్, సిపిఓ అశోక్ కుమార్, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, జిల్లా వ్యవసాయ అధికారు ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పీడీ శైలజ, డిఈఓ ప్రసాద్ బాబు, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, హార్టికల్చర్ డీడి ఉమాదేవి, జడ్పీ సీఈవో శివశంకర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రామునాయక్, ఏఎస్డబ్ల్యూవోలు రామ్మోహన్, శ్రీనివాసులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# కంట్రోల్ రూమ్ సిబ్బంది 24/7 ప్రకారం అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** -మొంథా తుఫాను నేపథ్యంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సిబ్బంది 24/7 ప్రకారం అప్రమత్తంగా ఉండి, తుఫానుకు సంబంధించి ఏదైనా సమాచారం అందగానే సంబంధిత అధికారులకు తెలియజేసే విధంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కంట్రోల్ రూమ్ సిబ్బందిని ఆదేశించారు.మంగళవారం ఉదయం మొంథా తుఫాను నిమిత్తం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్ లో డిజాస్టర్ మేనేజ్మెంట్ కు సంబంధించి ఏఏ శాఖలు సిబ్బంది ఉన్నారు, కేటాయించిన అందరూ విధులలో ఉన్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్ లో వ్యవసాయం, విద్యుత్, పంచాయితీ రాజ్, జిఎస్డబ్ల్యూఎస్, వైద్యారోగ్యం, అగ్నిమాపక సిబ్బంది కంట్రోల్ రూమ్ లో విధుల్లో ఉన్నట్టు అక్కడి సిబ్బంది కలెక్టర్ కు వివరించారు. కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన 08555-289039 ల్యాండ్ లైన్ నెంబర్ పనిచేస్తుందా లేదా అని చెక్ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఒకవేళ ల్యాండ్ లైన్ బిజీగా ఉన్నప్పుడు కంట్రోల్ రూమ్ లో విధుల్లో ఉన్న సిబ్బంది అందరి మొబైల్ నెంబర్లు సంబంధిత శాఖలు మరియు తాసిల్దార్ ల వద్ద ఉండాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ "అవేర్" వెబ్ సైట్ ను గమనిస్తూ అందులోని ఐఎండి వాతావరణ శాఖ అలర్టులను అధికారులకు తెలియజేయాలన్నారు. అలాగే ఎప్పటికప్పుడు రైన్ ఫాల్ ఎంత ఉంది ఎక్కడైనా రోడ్లు దెబ్బతిన్నాయా, చెరువులు వాగులు వంకలు ఓవర్ ఫ్లో అవుతున్నాయా, విద్యుత్ సరఫరాలో అంతరాయం, ప్రాణ, ఆస్తి, పంట, ఇళ్ల డ్యామేజెస్ సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాని సంబంధితలందరినీ అప్రమత్తం చేయాలన్నారు. సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉండాలని సూచించారు.

# ధర్మవరం ఐసిడిఎస్ కోఆర్డినేటర్‌పై చర్యలు తీసుకోండి

- అంగన్వాడి టీచర్లపై దురుసు ప్రవర్తన
- అవినీతి సొమ్ము కోసం కొత్త పద్ధతికి నాంది
- అప్పుగా అంటూ పలువురు నుంచి వసూళ్ల పర్వం.
- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కి ఏఐఎస్బి ఫిర్యాదు



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని సిడిపిఓ కార్యాలయంలో ఏళ్లకొద్దీ పాతుకుపోయిన కాంట్రాక్టు ఉద్యోగి నరేందర్ రెడ్డి అవినీతి అక్రమాలు పాల్పడుతూ అంగన్వాడి టీచర్లపై వేధింపులు గురిచేస్తూ మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఏ ఐ ఎస్ బి విద్యార్థి సంఘం నాయకులు పోతలయ్య ఫిర్యాదు చేశారు. ధర్మవరం క్లస్టర్ పరిధిలో ఉన్న అంగన్వాడి టీచర్లను ఆయా లను వేధిస్తూ డబ్బులు ఇవ్వకపోతే వారి యొక్క ఆఫీస్ వర్క్ సంబంధించి యాపులు యొక్క లింకులను పనిచేయకుండా ఆ వెబ్సైట్లను క్లోజ్ చేసి అంగన్వాడి టీచర్లను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అదేవిధంగా గత కొన్ని రోజుల కిందట ధర్మవరం రూరల్ ప్రాంతానికి చెందిన ఒక అంగన్వాడీ టీచర్ పట్ల డబ్బు కాజేసి ఆ యొక్క టీచర్ యొక్క భర్తను వారి యొక్క సొమ్మును తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులు గురిచేస్తున్నారని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ధర్మవరం క్లస్టర్ పరిధిలో ఉన్నటువంటి దాదాపు 280 అంగన్వాడి సెంటర్లకు సంబంధించి ప్రతి అంగన్వాడి సెంటర్లో నెలకు రెండు సార్లు సి బి ఈవెంట్ ప్రోగ్రాం జరుపుతారనీ ఆ యొక్క ప్రోగ్రాంకు సంబంధించి దాదాపుగా ఒక్కొక్క ప్రోగ్రాం కి 250 రూపాయలు చొప్పున నెలకి 500 రూపాయలు ఆ యొక్క కార్యక్రమం సంబంధించి నిధులు విడుదలవుతాయి. ఈ యొక్క నిధులు సంవత్సరానికి ఒక్కసారి ప్రతి ఒక్క అంగన్వాడి టీచర్ దీనిని డ్రా చేసుకునే పద్ధతి అదేవిధంగా ఈ యొక్క అమౌంటు విడుదల కావాలంటే అవినీతి పరుడైన నరేంద్రుడు ఈ బిల్లును సిద్ధం చేయాల్సి ఉంటుంది . అలా బిల్లు పాస్ కావాలంటే ప్రతి ఒక్క అంగన్వాడి సెంటర్ నుండి రూ.500 నుండి రూ.1000 డిమాండ్ చేస్తున్నట్లు అంగన్వాడి టీచర్లు పేర్కొంటున్నట్లు వారు ఫిర్యాదులు పేర్కొన్నారు.అంతేకాకుండా క్లస్టర్ వ్యాప్తంగా ఉన్నటువంటి అంగన్వాడి టీచర్ల పై అక్రమ వసూళ్లకు కొత్త పద్ధతినీ ఎంచుకున్నారన్నారు. అప్పు అన్న కొత్త పేరు పెట్టి అంగన్వాడి టీచర్ నుంచి అక్రమంగా వసూలు చేస్తున్నాడనీ ఇచ్చిన అప్పు తిరిగి అడిగితే వేధింపులతో పాటు వారి యొక్క విధులకు ఆటంకం కలిగించి వెబ్సైట్లో యాప్ పనిచేయకుండా చేయడంలో ఆయన దిట్ట వారిచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు. క్లస్టర్ లోని అంగన్వాడి టీచర్లను వేధిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నటువంటి నరేంద్ర రెడ్డి పై వెంటనే చర్యలు తీసుకొని క్లస్టర్ వ్యాప్తంగా ఉన్న అంగన్వాడి టీచర్లు పడుతున్న తీవ్ర ఇబ్బందుల గూర్చి ఆలోచించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏఐఎస్బి విద్యార్థి సంఘము నాయకులు మురళి, జయ తదితరులు పాల్గొన్నారు.

### షెడ్యూల్ కులాల ప్రజల

# సమస్యలు సత్వర పరిష్కారానికి కృషి

-షెడ్యూల్ కులాల శాసనసభ్యుల కమిటీ చైర్మన్ కుమార రాజా
- జిల్లా షెడ్యూల్ కులాల సమస్యల పై 200 ఫిర్యాదుల స్వీకరణ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో షెడ్యూల్ కులాలకు చెందిన ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల శాసన కమిటీ కృషి చేస్తుందని కమిటీ అధ్యక్షులు కుమార రాజా తెలిపారు.మంగళవారం ఉదయం అనంతపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో షెడ్యూల్ కులాలకు చెందిన సంఘాల నాయకులు, ప్రజల నుండి వివిధ ఫిర్యాదులను కమిటీ బృందం స్వీకరించింది.కమిటీ చైర్మన్ కుమార రాజాతో పాటు సభ్యులు ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ,శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు, బోనెల విజయచంద్ర, రోషన్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఎస్సీ వర్గాల నుంచి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లాలోని షెడ్యూల్ కులాలకు చెందిన ప్రజల పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా శాసనసభ కమిటీ బృందం చర్యలు తీసుకుంటుందని పేర్కొంది. ప్రస్తుతం వినతుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా వచ్చిన సమస్యలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులను ఆదేశించారు. మూడు గంటల పాటు ప్రజల నుండి దాదాపు 200 వినతులను స్వీకరించామని.. వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఫిర్యాదు దారులకు కమిటీ బృందం ఆత్మస్థైర్యాన్ని కల్పిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

### షెడ్యూల్ కులాల సమస్యలపై ప్రధాన ఫిర్యాదులు

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరుమండలంలోని మదిగుబ్బ గ్రామ నివాసి పద్మావతి అనే ఎస్. సి. కులానికి చెందిన మహిళకు చెందిన సర్వే నంబర్ 163/8 లో 47 సెంట్ల భూమిని ఇతరులు దౌర్జన్యంగా కబ్జాచేసుకున్నారని రీసర్వేలో తన పేరును అధికారులు తొలగించినందున తనకు న్యాయం చేయాలని కోరుతూ కమిటీ బృందానికి ఫిర్యాదు చేసింది. జిల్లాలో దళిత, గిరిజనులపై జరుగుతున్న దాడులపై నమోదైన కేసులపై విచారణ సకాలంలో పూర్తిచేయాలని ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధకచట్టం జిల్లావ్యాప్తంగా సక్రమంగా అమలు చేయాలని వివిధ సంఘాలకు చెందిన నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఎస్సీ ఎస్టీలకు 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిందని తిరిగి ఆ పథకాలను అమలు చేయాలని, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ పేదలకు గత 60 సంవత్సరాలుగా ఆర్డీటి స్వచ్ఛంద సంస్థ అనేక విధాలుగా ఆదుకుంటున్న ఎఫ్ సిఆర్ ఏ రెన్యువల్ ను కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తూ పలువురు దండోరా నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని వసతి గృహాలను ఆధునికంగా అన్ని సౌకర్యాల తో నిర్మించాలని అర్జీని సమర్పించారు. సమగ్రశిక్ష సెక్టోరియల్ పోస్టుల్లో ఎస్సీ ఉపాధ్యాయులకు అన్యాయం చేశారని, సమగ్ర విచారణ జరిపి ఎస్సీ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని చైర్మన్‌కు సంఘాల నాయకులు వినతిపత్రం అందచేశారు. ఎస్జీటీలలో 2017 లో బ్యాగ్ లాక్ నోటి ఫికేషన్ ఇవ్వడం జరిగిందని చాలా కాలంగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసే విధంగా కమిటీ ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్ నాయకులు వినతిపత్రాన్ని సమర్పించారు.బుడగలను ఎస్సీ కులంలో చేర్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న యువతి,యువకులకు వెంటనే సొమ్ము చేయాలని నాయకులు వినతిపత్రం అందచేశారు.వినతిపత్రాలు అందచేసిన సంఘాల నాయకులలో యల్లన్న, సాకే హరి, అక్కులప్ప, శంకర్,నారాయణస్వామి, బేడ బుడగల అంజి, నల్లప్ప, బంగి ఓబుళపతి, చిన్న అంజి, ఎంఎస్ఎఫ్ నగేష్, మద్దెల చెరువు మల్లి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసెంబ్లీ అసిస్టెంట్ సెక్రటరీ డా. రమణయ్య, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కుష్బూ కొఠారి, వివిధ ఎస్సీ ఎస్టీ సంఘాలకు చెందిన ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులు ఫిర్యాదుదారులు తదితరులు పాల్గొన్నారు.



### పారిశుద్ధ కార్మికులకు

# శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలి

- సాంఘిక సంక్షేమ శాసన సభ కమిటీ చైర్మన్‌కు ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రజల ఆరోగ్యం, నగర శుభ్రత కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టాలు లెక్కచేయకుండా సేవలం దిస్తున్న అనంతపురం మున్సి పాలిటీకి చెందిన పారిశుద్ధ కార్మికులను రెగ్యులరైజ్ చేసి శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని... మంగళ వారం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర శాసనసభ సాంఘిక సంక్షేమ కమిటీ చైర్మన్, పామూరు ఎమ్మెల్యే వర్ల కుమార్ కు జిల్లా ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు ఎం అజయ్ బాబు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ఆరోగ్య రక్షణలో ముందుండి పనిచేసిన ఈ కార్మికులు ఇప్పటికీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగ భద్రత లేకుండా కొనసాగుతుండటం విచారకరమని అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎస్.కే. తిరుపాల్ తెలిపారు. పారిశుద్ధ కార్మికులు సమాజానికి అత్యవసరమైన సేవలు అందిస్తున్నందున వారిని శాశ్వతంగా నియమించి, వారి సేవలకు గౌరవప్రదమైన గుర్తింపు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు కేఆర్. సురేష్ బాబు, సభ్యులు వెంకట నరసయ్య, శశిభూషణ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఉద్యోగావ భద్రత కల్పించాలని, పిఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ ని కూడా ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రతిపత్రం అందజేశారు.

# ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

- జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఈనెల 31న ఏఐటీయూసీ దినోత్సవంను జిల్లా వ్యాప్తంగా కార్మికులు, ఉద్యోగులు ఘనంగా నిర్వహించాలని ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా ఏఐటియుసి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. రాజారెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 31 న జరగబోయే ఏఐటియుసి 106 వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.1920 అక్టోబర్ 31 న ముంబాయి నగరంలో ఏఐటియుసి స్థాపించినప్పటి నుండి స్వాతంత్ర్య పోరాటంతో పాటు అనేక కార్మిక సమస్యలపై పోరాటం సాగించిందన్నారు.ప్రస్తుత ప్రభుత్వాలు సంఘటిత,అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల పక్షాన చట్టాలు చేయడం లేదన్నారు,కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ కార్మిక హక్కులను కాలరాస్తున్నాయన్నారు, కార్మికుల సమస్యలపై ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణుడు,జిల్లా కార్యదర్శులు రాజు,ఈశ్వరయ్య,ఇబ్రహీం, జిల్లా నాయకులు రామకృష్ణ, మహేష్,భాషా, నారాయణ,వేణు,అక్బర్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ,బీసీ రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టాలి




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : వచ్చే శాసన సభ సమావేశాల్లో రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 15(5) ప్రకారం ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టాలని మంగ ళవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ శాసనసభ కమిటీ చైర్మన్ వర్లకుమార్ రాజా, సభ్యులు, ఎమ్మెల్సీ గ్రీష్మకు ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వివిఎం రవిశంకర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. దేశంలో ప్రవేటు విద్యాసంస్థలను విపరీతంగా పెరుగుతున్న వాటిలో చేరే ఎస్సీ, ఎస్టీ బీసీలు మాత్రం రిజర్వేషన్ లేకపోవడంతో ఆర్థిక స్థోమత లేక వాటిలో చేరలేకపోతున్నారని,వెంటనే అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి కోశాధికారి సోమశేఖర్, సభ్యులు సుగప్ప, జిల్లా సలహాదారులు బివిఎన్ సుబ్బన్న , సురేష్, జయ ప్రకాష్ పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**ధ్వజస్తంభ ప్రతిష్ట చేయడం శుభ పరిణామం**

**ఎమ్మెల్యే సురేంద్రబాబు, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్ర రెడ్డికు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు**

**ఆధ్యాత్మిక చింతతోనే మానవునికి ప్రశాంతత - బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి**

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. బ్రహ్మసముద్రం మండలం, నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, ఎమ్మెల్యే సురేంద్రబాబు, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి కక్షలతో అల్లాడిపోయిన గ్రామాలలో అందరూ కలిసి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టకు, పార్టీలకు అతీతంగా కలవడం పండగ వాతావరణం తలపిస్తుందని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి దినం దేవున్ని ప్రార్థిస్తున్నాం అన్నారు. వర్షాల కారణంగా ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆలయ అభివృద్ధి కొరకు, ప్రహరీ గోడ నిర్మిస్తానన్నారు. ఈ గ్రామంలో వాటర్ ప్లాంట్ ప్రజలకు అందుబాటులో



తేవడానికి అన్ని ఏర్పాట్లు చేస్తానన్నారు. రాష్ట్ర స్థాయిలో రన్నింగ్ ఇతర పోటీల్లో పాల్గొని రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థిని ఎమ్మెల్యే సురేంద్రబాబు సత్కరించి, నగదు బహుమతి అందజేశారు. అనంతరం రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషి ఆధ్యాత్మిక చింతనతోనే మానవునికి ప్రశాంతతనిస్తుం దని, పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామాలలో దేవాలయాలలో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొని, సన్మార్గంలో నడిచాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

గ్రామాలలో దేవాలయాలు నిర్మించుకోవడం శుభ పరిణామం అని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబు, మాజీ ఎమ్మెల్యే, కాపు రామచంద్రారెడ్డి దంపతులు, గ్రామ ప్రజలతో కలిసి ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు మాజీ ఎమ్మెల్యే, తాజా ఎమ్మెల్యేలకు ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణదుర్గం మున్సిపాలిటీలోని 12, 15వ వార్డులలో పర్యటించిన తలారి రంగయ్య

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని 12, 15వ వార్డులలో మాజీ ఎంపీ, వైయస్సార్సీపి సమన్వయకర్త తలారి రంగయ్య పర్యటించారు. వార్డులలోని ప్రధాన వీధులతో పాటు, సందుల్లోనూ పర్యటించి స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా డ్రెయినేజి, వీధి దీపాలు, తాగునీటి సమస్య, రోడ్లు వంటి సమస్యలు స్థానికులు రంగయ్య దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తలారి రంగయ్య స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తలారి రాజ్ కుమార్, కౌన్సిలర్లు పరమేశ్వరప్ప, లక్ష్మన్న, టౌన్ కన్వీనర్ ఐ సుధీర్, వైసీపీ సీనియర్ నాయకులు బోయ గణేష్, లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పి హనుమంతరెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు తలారి చరణ్, యువ నాయకులు శ్రీకాంత్, ఉమాపతి షేక్షావలి, వాల్మీకి మంజు, ఓం ప్రకాష్, వార్డ్ నాయకులు మంజు, అనిల్, కార్తీక్, హర్ష తేజ రాజు శివప్ప రమేష్ రఘు మధు, వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి బోరంపల్లి రామిరెడ్డి, మహిళా నాయకురాలు రిజ్వానా, రాజు, గణేష్ సునీల్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తాం - మాజీ ఎంపీ తలారి రంగయ్య

**రచ్చబండ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డ మాజీ ఎంపీ**

**కూటమి ప్రభుత్వం ఒక్క మెడకల్ కాలేజ్ అయిన కట్టిందా - మాజీ ఎంపీ తలారి రంగయ్య**

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేయడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తున్నామని మాజీ ఎంపీ తలారి రంగయ్య అన్నారు. మండల పరిధిలోని భట్టువానిపల్లి గ్రామంలో కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఒక్క మెడికల్ కాలేజ్ అయినా కట్టిందా అంటూ రాష్ట్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలు మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనుమతులు ఇచ్చినప్పటికీ, ఒక్క మెడికల్ కాలేజీ కూడా పూర్తి చేయలేదన్నారు. సొంత నిధులతో కళ్యాణదుర్గం అభివృద్ధి చేస్తానని, అబద్ధాల మాటలు ప్రజలకు చెప్పిన ఎమ్మెల్యే ఎక్కడ మీ అభివృద్ధి అని ఎమ్మెల్యేని మండిపడ్డారు. నూతిమడుగు బ్రిడ్జి పనులు నాలుగు నెలల పూర్తి చేస్తామన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు, ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ఎక్కడ నిలబెట్టుకున్నారని తలారి రంగయ్య మండిపడ్డారు. ఆర్భాటాలకు,



అబద్ధాలకు, అభివృద్ధి చెందిందే తప్ప, నియోజకవర్గంలో అభివృద్ధి చెందలేదని తలారి రంగయ్య ఎమ్మెల్యే సురేంద్రబాబుని నిలదీశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ, ఎంపీపీ మారుతమ్మ ఆంజనేయులు, కళ్యాణదుర్గం మండల కన్వీనర్ గోళ్ళ సూరి, కంబదూరు మండల కన్వీనర్ కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, ఎంపీపీ భీమేష్, జడ్పిటిసి గుద్దిళ్ళ నాగరాజు, బ్రహ్మసముద్రం, కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీ రాజ్ మండల అధ్యక్షులు కేశవ్ గౌడ్, యూత్ వింగ్ అధ్యక్షులు హులికల్లు మల్లికార్జున, వైసీపీ యువ నాయకులు నరేష్, వేణు, అనిల్ స్థానిక వైసీపీ నాయకులు వెంకటేశులు, మధు, ఆంజనేయులు, నాగేంద్ర, చిన్నంజి, నాగేంద్ర, వన్నూరుస్వామి, మారెప్ప, చౌడన్న, మల్లి, గొల్ల అంజి, తలారి, పాతన్న, చిన్న, పాతన్న గంగాధర, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా సమావేశంలో టిడిపి యువ నాయకులు ధర్మతేజ




**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజావేదికలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సోషల్ మీడియా టీమ్స్ తో టిడిపి యువ నాయకులు ధర్మతేజ సమావేశం నిర్వహించడం జరిగినది. సోషల్ మీడియాలో అందరూ యాక్టివ్ గా ఉండాలి అని సురేంద్ర బాబు, కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలలోకి తీసుకొని వెళ్ళే బాధ్యత మీ మీద ఉంది అని పేర్కొన్నారు. సోషల్ మీడియా నడుపుతూ గతం లో కేసులు పడిన వారికి తోడు గా నిలబడి సమస్య పరిష్కారం చేస్తాం అని పేర్కొన్నారు.

# స్కూల్ గేమ్ ఫెడరేషన్ బెలుగుప్ప మండలంలో అండర్-14, 17 బాల, బాలికల కబడ్డీ పోటీలు ఎంపికలు





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెంకటాద్రి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి అండర్ 14 మరియు 17 బాల, బాలికల కబడ్డీ పోటీలు మరియు ఎంపికలు మంగళవారం నిర్వహించారు, పోటీలలో మండలంలోని 7 పాఠశాలలు పాల్గొన్నాయి. యు -14 బాలుర విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాలువపల్లి మొదటి స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంకంపల్లి రెండో స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బెలుగుప్ప మూడవ స్థానం. యు -17 బాలుర విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెంకటాద్రి పల్లి మొదట స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బెలుగుప్ప రెండవ స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాలువపల్లి మూడవ స్థానం. యు -14 బాలికల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాలువపల్లి ప్రథమ స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంకంపల్లి ద్వితీయ స్థానం, ఎం పి యు పి ఎస్, కోనంపల్లి తృతీయ స్థానం సాధించాయి. ఈ టోర్నమెంట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కబడ్డీ యు - 14 మరియు17 బాలుర, బాలికల జట్లను ఎంపిక చేసి బెలుగుప్ప మండలం నుండి కళ్యాణదుర్గం డివిజనల్ లెవెల్ లో త్వరలో జరిగే పోటీలకు అర్హత సాధించి పాల్గొంటాయి. గెలుపొందిన మరియు ఎంపికైన జట్లను ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వివేకానంద, ఉపాధ్యాయులు హనుమంతప్ప, శ్రీరాములు, గోపాల్ రెడ్డి పిడి, రాఘవేంద్ర పిడి, ఉపాధ్యాయులు నాగరాజు, నరేష్, సూర్యనారాయణ, కోటప్ప పిడి, చంద్రశేఖర్ పిఈటి తదితరులు పాల్గొని గెలపొందిన జట్లను అభినందించి, డివిజన్ లెవెల్ లో చక్కగా రాణించి మన మండలం ప్రథమ స్థానంలో సాధించాలని ఆకాంక్షించారు.

# అండర్ 14 అథ్లెటిక్స్ గేమ్స్ విజేతలుగా నిజవల్లి విద్యార్థులు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన బాలురకు బాలికలకు అండర్ 14, అండర్ 17లో పలు పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వీటిలో అథ్లెటిక్స్ విభాగంలో నిజవల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయతలగా నిలిచారు. అండర్ 14 లో హేమంత్, కౌశిక్ (వాలీబాల్,) సాగర్ (షార్ట్ పుట్), ధనుష్, లిఖిత్ (కబడ్డీ) వీటిలో వండర్ 14 అర్హత సాధించారు. గేమ్స్ అండ్ అథ్లెటిక్స్ లో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు, వ్యాయామ ఉపాధ్యాయుడు అఖిల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## ప్రజా వేదికలో ఘనంగా టిడిపి నాయకుడి జన్మదిన వేడుకలు




కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రజా వేదికలో కుందుర్పి సాగునీటి సంఘం అధ్యక్షులు రామ్మూర్తి నాయకుడు జన్మదిన వేడుకలను మన ఎమ్మెల్యే సురేంద్ర బాబు, యువ నాయకులు దేవినేని ధర్మ తేజ తోటి మిత్రులతో నాయకులతో కలిసి పుట్టినరోజును జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ ప్రజా వేదికలు మా ప్రియతమ నాయకులతో నా జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను అని అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శెట్టూరు కన్వీనర్ టిఆర్ తిప్పేస్వామి, గురు, తెలుగుదేశం పార్టీ నాయకులు అనిల్, సత్తి, శరత్, తిప్పేస్వామి దిలీప్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండండి - సిడిపిఓ పద్మావతి

కంబదూరు, మేజర్ న్యూస్ : మొంథా తుఫాను ఏర్పడడం వల్ల మూడు రోజులు అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని మండలంలోని అంగన్వాడి సెంటర్లకు చిన్నపిల్లలు పంపించకండి, జాగ్రత్తలు తీసుకోవాలని వారి తల్లిదండ్రులకు తెలియజేశారు. అలాగే 9 నెలల గర్భవతులు ఈ మూడు రోజులు హాస్పిటల్ కు వెళ్లాలని లేదంటే ఇళ్లలోనే అప్రమత్తంగా ఉండాలని మండలంలోని ఉన్న అంగన్వాడి సెంటర్ల టీచర్లకు సిడిపిఓ పద్మావతి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## వేదవతి నది వద్ద ప్రజలు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి అధికారులు, పోలీసులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బిటిపి ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల చేయడంతో వేదావతి హగరి నదిలో నీటి ఉధృతి పెరిగిందని వాహన దారులు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని నీటిలో దిగడం గాని, పోవడం గాని చేయకూడదని తహసిల్దార్ అనిల్ కుమార్, ఏఎస్ఐ రాందాస్ తెలిపారు. అనంతరం నది ప్రభావం చూడ్డానికి వచ్చిన ప్రజలను ఏఎస్ఐరాందాస్ ఇక్కడ ఉండకూడదని చెప్పి పంపించడం జరిగింది.

## మాదక ద్రవ్యాలు నిర్మూలన అందరి బాధ్యత - డ్రగ్స్ ఏడీ వీర కుమార్ రెడ్డి



పామిడి,రూరల్ మేజర్ న్యూస్ : మాదక ద్రవ్యాలు నిర్మూలన అందరి బాధ్యత అని డ్రగ్స్ ఏడీ వీరకుమార్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంళవారం విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్ ప్రమాదాలు యువత భవిష్యత్తు భద్రత అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డ్రగ్స్ వాడకం వల్ల జీవితాలు నాశనం అవుతాయన్నారు. ప్రతి విద్యార్థి బాధ్యతగా వ్యవహరించి డ్రగ్స్కు దూరంగా ఉంటూ వాటిని అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వాడకం వల్ల మానసిక, శారీరకంగా అనారోగ్యానికి గురవుతార న్నారు. అలాగే సమాజంలో అప్రతిష్టపాలవుతా రన్నారు. ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం డ్రగ్స్, గంజాయి వినియోగం, నిల్వ, రవాణా, క్రయ విక్రయ కార్యకలాపా లకు కఠిన శిక్షలు విధించడం జరుగుతుందన్నారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో, జీవి తాన్ని ప్రేమించండి, భవిష్యత్తును కాపాడుకోండి అనే నినాదాల పోస్టర్లను విడు దల చేశారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు అశోక్ రెడ్డి, మాధవి, పామిడి సీఐ యుగంధర్, ఈగల్ ఎస్ఐ హనుమంతు, ఇన్చార్జి ప్రిన్సిపల్ కృష్ణ కుమార్, ఎన్ఎస్ఎస్ పీ ఓ అక్కులన్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసం విద్యార్థుల విజయానికి పునాది

### ఏ రోజు పని ఆరోజే పూర్తి చేసుకోవడంతో ఒత్తిడిని జయించవచ్చు

### ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్






శెట్టూరు, మేజర్ న్యూస్ : వ్యక్తిత్వ వికాసం అనేది విద్యార్థుల విజయానికి పునాది లాంటిది అని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ అన్నారు. గత రెండు రోజులుగా శెట్టూరు మండలం మోడల్ పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాల, కేజీబీవీ పాఠశాలలో వ్యక్తిత్వ వికాసం పై ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి వచ్చిన శిక్షణ నిర్వాహకులతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు గా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు మానసిక ఒత్తిడిని ఎలా జయించాలి లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలి అనే అంశాల పై ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు వివరించిన తీరు చాలా బాగుందన్నారు. ప్రతి విద్యార్థి పరీక్షల సమయంలోనే ఎక్కువగా ఒత్తిడికి గురవుతుంటారని అన్నారు. ప్రతిరోజు విద్యార్థి ఏ రోజు వర్క్ ఆరోజే పూర్తి చేయాలని తెలియజేశారు. ప్రతి విద్యార్థి 6 – 8గంటలు నిద్ర అవసరం అన్నారు. విద్యార్థులు చదివేటప్పుడు 45 – 60 నిమిషాలకు ఒకసారి 5 – 10 నిమిషాలు బ్రేక్ తీసుకోవాలన్నారు. ప్రతి రోజు విద్యార్థులు నడవడం, నీళ్లు త్రాగడం, గాలి పీల్చడం ఉదయం సమయంలో చేయాలన్నారు. ప్రతి విద్యార్థి టైం టేబుల్ ని పాటించాలని, రోజుకు 24 గంటలు ఉంటే అందులో 6-8 గంటలో నిద్ర, 16గంటలు సమయం మిగిలి ఉంటుంది. మన సమయానికి అనుగుణంగా 16గంటలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి తమకు ఒత్తిడి అనిపించే అంశాలను ముందుగా తల్లి దండ్రులకు లేదా గురువులకు లేదా స్నేహితులతో పంచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి వ్యాయామం తప్పని సరిగా చేయాలని వివరించారు. విద్యార్థి దశలో విద్యార్థికి జీవితం మరియు లక్ష్యం అనేది ఉండాలన్నారు. అప్పుడే లక్ష్యాన్ని చేరుకోగలమని తెలియజేశారు. జెన్ జెడ్ వాళ్ళు ప్రతీ చిన్నదానికి విచక్షణను కోల్పోయి ప్రవర్తించటం విద్యార్థి దశలోనే ఆత్మహత్యల వైపు ఆలోచనలు, డిప్రెషన్ కు లోనవ్వటం పై విద్యార్థుల్లో చైతన్యం నింపారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పట్ల భాధ్యతను పెంచలన్నారు. అలాగే హైదరాబాద్ నుండి విచ్చేసిన శిక్షకులు హిప్నటైజేషన్ చేస్తూ చెప్పిన క్లాస్ విద్యార్థులను ఉపాధ్యాయులను కంటతడి పెట్టించింది. ఈ శిక్షణ తరగతులు విద్యార్థులకు చాలా ఉపయోగకరం అని వీటి వల్ల విద్యార్థి దశలోనే పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఆలోచన రావాలని మండల ఏం ఈ ఓ లు శ్రీధర్, వాణిదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ ఖాన్ అన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్ నిర్వహించడం పై విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేసి ప్రశంశించారు.

# బిసి హాస్టల్‌లో మౌలిక వసతులు కల్పించండి

### వైసీపీ బీసీ నాయకుల డిమాండ్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో స్థానిక ముక్కిడి పేటలో ఉన్న బీసీ హాస్టల్ లను నియోజకవర్గ ఇంచార్జ్ దీపిక వేణురెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో నియోజవర్గ బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు హాస్టల్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ లో నెలకొన్న సమస్యలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ హాస్టల్లో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయనీ కనీసం కాంపౌండ్ వాల్ కూడా లేకుండా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హాస్టల్లో కనీసం మెనూ కూడా పాటించడం లేదన్నారు. దీంతోపాటు విద్యార్థులకు రావలసిన అరటిపండు కోడిగుడ్డు అదేవిధంగా పౌష్టికాహారం కూడా అందడం లేదని విద్యార్థులు తమ బాధల వ్యక్తం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే హాస్టల్ చుట్టూ ముళ్లకంపులు అదేవిధంగా అశుభ్రంగా ఉండడంతో విష సర్పాలు అదేవిధంగా పందులతో కూడా నిలయంగా మారిపోయిందని మండిపడ్డారు. వెంటనే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల వైసిపి ఇన్చార్జి దీపికా వేణు రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హాస్టల్ సమస్యల మీద పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మానేంపల్లి రామాంజనేయులు, కౌన్సిలర్ రోషన్ అలీ, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షుడు నందమూరి నగర్ మోహన్, ఏడోవ వార్డ్ ఇంచార్జ్ అయూబ్ బెగ్, నాయకులు కొల్లప్ప, నాగేంద్ర, బాబాజాన్, జుమకలపల్లి మూర్తి, కగ్గలు మూర్తి, సిరివరం రవి, లేపాక్షి చలపతి సీనప్ప, భాస్కర్ ప్రకాష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## “భారత రాజ్యాంగ దినోత్సవం”పై వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు



శెట్టూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రం నందు మంగళవారం ఉన్నత పాఠశాలలో “భారత రాజ్యాంగ దినోత్సవం” పై జరిగిన వ్యాసరచన, వక్తృత్వం మరియు క్విజ్ పోటీలలో మండల స్థాయి నుండి కళ్యాణదుర్గం నియోజకవర్గ స్థాయికి, ముగ్గురు విద్యార్థులు అర్హత సాధించారని మండల విద్యాధికారి వి శ్రీధర్ సార్ తెలియజేశారు. ఈ పోటీలలో మండలంలోని 12 ఉన్నత పాఠశాలలనుండి 36 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ 36 మంది విద్యార్థులలో చివరిగా ప్రతిభ కనబరచిన ముగ్గురు విద్యార్థులు నియోజకవర్గ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. 1. వి యస్ సచిన్, ములకలేడు ఉన్నత పాఠశాల, 2. చరణ్ తేజ, లక్ష్మంపల్లి ఉన్నత పాఠశాల, 3. బి నవ్య శ్రీ, చర్లోపల్లి ఉన్నత పాఠశాల. కళ్యాణదుర్గం స్థాయిలో ప్రతిభ కనబరచిన ఒక విద్యార్థిని త్వరలో జరిగే మాక్ అసెంబ్లీకి పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు శ్రీధర్ సార్, వాణీదేవా, ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ ఖాన్ మరియు మండలంలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నవంబర్ 3న ధ్వజస్తంభం ప్రతిష్ఠాపనకు ఆహ్వానం - ధర్మకర్త గాజుల విజయకుమార్




కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ మండల పరిధిలోని మాల్యాం గ్రామం నందు గల పురాతన దేవాలయం శ్రీ కల్లేశ్వర స్వామి ఆలయం నందు నవంబర్ మూడవ తేదీన నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఎస్సై నాగ మధుని ఆలయ ధర్మకర్త గాజుల విజయ్ కుమార్ గ్రామ పెద్దలతో కలిసి మంగళవారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త గాజుల విజయకుమార్ మాట్లాడుతూ శ్రీ కళేశ్వర స్వామి దేవాలయం నందు ఎండోమెంట్ వారి ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సాయ సహకారాలతో నవంబర్ రెండవ తేదీ నుండి మూడో తేదీ వరకు ధ్వజస్తం ప్రతి స్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ రెండవ తేదీన ఉదయం నుంచి గంగా పూజ పంచగవ్వ ప్రసనం గణపతి ఉమామహేశ్వర పూజ నవగ్రహ పూజ అష్టదిగ్బంధన పూజ ఏకాదశి రుద్రాల పూజ క్షేత్ర నాథుడి పూజ నూతన ధ్వజస్తంభానికి వివిధ అభిషేకాలు ఎలా అది గణపతి వాస్తు నవగ్రహ గ్రామ దేవత దుర్గా దేవత హెూమం వివిధ పూజలు నిర్వహించబడుతాయన్నారు. అలాగే మూడవ తేదీన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన నిర్వహిస్తున్నామని తెలిపారు. పై కార్యక్రమంలో మండలంలోని ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శరబన్న గౌడ, విజయకుమార్, సుదర్శన్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇంటింటా స్వదేశీ వస్తువులనే వాడుదాం

**భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్**



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** అధ్యక్షతన ఆత్మ నిర్భర్ భారత్ (స్వయం సమృద్ధి భారత్) ప్రతి ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ వస్తువులనే వాడుదాం అని పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ పుట్టపర్తి పట్టణంలో ప్రతి వార్డులోనూ స్వదేశీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రతి పౌరుడు స్వదేశీ వస్తువులు కొనుగోలు చేసేలా చూడాలని, ప్రతి బిజెపి నాయకులు కార్యకర్తలు పట్టణంలోనే ప్రతి ఇంటికి వెళ్లి మేకిన్ ఇండియా ఉత్పత్తులు వాడడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని తద్వారా భారత దేశం అభివృద్ధి చెంది ఇతర దేశాలపై ఆధారపడకుండా ముందుకు వెళుతుందని ఇంటింటా స్వదేశీ ఇది కేవలం నినాదం కాదు మన దేశాన్ని స్వయం సమృద్ధి వైపు నడిపించే ఒక మంత్రం అని తెలియజేశారు . ఈమధ్య జీఎస్టీ పన్నులు తగ్గడంపై పట్టణంలోని సూపర్ బజార్ లను సందర్శించి వినియోగదారులతో జీఎస్టీ రేట్లు తగ్గడం వల్ల నిత్యవసర సరుకులు రేట్లు తగ్గడం వల్ల సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందని జీఎస్టీ రేట్ల తగ్గింపు ఉపయోగాలు, వాటి వల్ల నిరుపేదలకు,సామాన్యులకు ఎంతో మేలు చేకూరుతుందని నరేంద్ర మోడీ చేపడుతున్న ఈ సంస్కరణలను వాటి అమలులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని దుకాణ యజమానులకు పలు సూచనలు చేశారు. అధిక రేట్లతో ఎవరైనా ప్రజలను మోసం చేస్తుంటే తమ దృష్టికి, సంబంధిత అధికారులకు సమాచారం ఇస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ జిల్లా అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్ పట్టణ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్ జిల్లా కోశాధికారి సురేంద్రబాబు జిల్లా కార్యదర్శి సభ్యులు రామాంజనేయులు నారాయణ బాలగంగాధర్, జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ మేదర శ్రీనివాసులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం.. ప్రాణ దాతలు అవుదాం

**హిందూపురం మేజర్ న్యూస్:-** దేశంలో ఎన్నడూ రక్తం కొరతతో ఏ ప్రాణం పోకూడదని ఇందుకోసం దేశంలోని ఆరోగ్యవంతులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఆల్ ఇండాద్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు అమన్ పిలుపునిచ్చారు. శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణం లోని చౌడేశ్వరి కాలనీకి చెందిన హరిత అనే గర్భిణీ మహిళకు కాన్పు కోసం వైద్యులు బి పాజిటివ్ రక్తం రెండు యూనిట్లు రక్తం అవసరమని తెలియజేయగా ఎక్కడికి వెళ్లాలి ఎవరిని సంప్రదించాలో తెలియని సమయంలో అక్కడున్న ఆల్ ఇండాద్ చారిటబుల్ ట్రస్ట్ వాళ్లని సంప్రదించగా వెంటనే హాస్పిటల్ దగ్గరికి చేరుకొని 34 వ వార్డు టిడిపి ఇంచార్జ్ ఆమీన్ సుల్తాన్ బి పాజిటివ్ రెండు యూనిట్లు రక్తదానం చేశారు. అనంతరం ఆల్ ఇండాద్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎండిఏ ఆమన్ మాట్లాడుతూ మా సేవ కార్యక్రమాలు 24ఐ7 గంటలు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నాం మా ట్రస్ట్ సిద్ధాంతం ఎల్లప్పుడూ నిరుపేద లకి తోడుగా అండగా ఉంటూ ఎలాంటి సమయం లోనైనా సంప్రదించిన 9666913062 అందుబాటులో ఉంటామని రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి ప్రతి దానం చాలా కీలకమైనది, మీరు ప్రాణాలను కాపాడే మార్పును తీసుకురాగలము గాయాలు, శస్త్రచికిత్స చేయించుకుంటున్న రోగులు లేదా సికిల్ సెల్ వ్యాధి వంటి రక్త మార్పిడి అవసరమయ్యే పరిస్థితులు ఉన్న రోగులకు రక్తం, రక్త ఉత్పత్తులు అవసరం.స్వచ్ఛంద రక్తదానం చేయుటానికి ఎప్పుడు మా ట్రస్ట్ తరుపున ముందుంటామని స్పష్టం చేశారు.

## అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన కొత్త పోలీస్ భవన నిర్మాణం

**వ్యాపారుల నుంచి అద్దెకు దరఖాస్తులు!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం నగరంలో పోలీసు శాఖ మౌలిక సదుపాయాల విస్తరణలో భాగంగా కొత్త నిర్మాణ ప్రణాళిక ప్రారంభమైంది. అనంతపురం కోర్టు రోడ్డులో ఉన్న టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన పోలీస్ శాఖకు చెందిన 5090 విస్తీర్ణం ఖాళీ స్థలంలో కొత్త భవనం నిర్మాణానికి జిల్లా పోలీస్ అధికారులు చర్యలు ప్రారంభించారు. ఈ భవనం సెల్యూలార్ మరియు %+%o2 (గ్రౌండ్ ప్లస్ రెండు అంతస్తులు) నిర్మాణ పద్ధతిలో ఉండనుంది. ఇందులో సెల్యులార్, గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్లలు వ్యాపార ప్రయోజనాల కోసం అద్దెకు (రెంటల్) ఇవ్వబడతాయి.సెకండ్ ఫ్లోర్లో మాత్రం ట్రాఫిక్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయబడుతుంది, దీనికి ప్రత్యేక ప్రవేశద్వారం (సపరేట్ ఎంట్రన్స్) ఉంటుంది. భవన నిర్మాణానికి చీఫ్ ఆఫీస్ నుండి అనుమతులు అందిన వెంటనే, 6 నెలల వ్యవధిలో నిర్మాణ పనులు పూర్తి చేసి అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ భవనంలో స్థలాన్ని అద్దెకు తీసుకోవాలనుకునే ఆసక్తి కలిగిన వ్యాపారులు తమ వ్యాపారం వివరాలు, చిరునామా మరియు అడ్వాన్స్ రుసుము వివరాలతో కూడిన దరఖాస్తులు Addl. Supdt. of Police (AR%) ఆఫీస్, జిల్లా పోలీస్ కార్యాలయం, అనంతపురం కు 05.11.2025 లోపల పంపవలసిందిగా కోరారు.

# విద్యార్థులు సామాజిక సేవకు అంకితం కావాలి



**బుక్కపట్నం మేజర్ న్యూస్:** స్థానిక పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 వాలంటీర్లు ప్రత్యేక శిబిరాన్ని నగర మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ పెనుగొండ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ బోక్సం పల్లి రామకృష్ణ కళాశాల ప్రిన్సిపల్ జయప్ప మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రతాప్ ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు నాలుగు గోడల మధ్య చదివే కాకుండా సామాజిక దృక్పథం అలవర్చుకొని పెనుగొండ పట్టణంలో మరీ ముఖ్యంగా విజయనగర రాజుల కాలంనాటి వేసవి విడుదలైన గగన్ మహల పరిశుభ్రంగా పెట్టుకుందామని ముందుకు వచ్చినటువంటి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ని ప్రత్యేకంగా అభినందిస్తూ ఇక్కడ గగన్ మహల్ ప్రాంతంలో ముండ్ల చెట్లతో మరియుపిచ్చిముక్కలతో నిండిపోయిన ప్రాంతాన్ని పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయప్ప మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక దృక్పథాన్ని అలవర్చుకొని ఇలాంటి చారిత్రకమైన ప్రదేశాలు పెనుగొండలు చాలా ఉన్నాయి మరి ముఖ్యంగా గగన్ మహల్ ప్రదేశాన్ని మనమందరు కూడా సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతికూలం పైన ఉందని తెలియజేశారు మరి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ విద్యార్థులు ఏడు రోజుల్లో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా రెండు రోజులు గగన్ మహల్ ప్రాంతాన్ని ఉన్నటువంటి కంప చెట్లను పిచ్చి మొక్కలను తొలగించడం జరుగుతుంది. దీనిలో విద్యార్థులు విద్యార్థులు పాత్ర విద్యార్థులకు పాత్ర ముఖ్యమైనదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ శ్రీరాములు ,రిటైర్డ్ ఎంఈఓ ప్రభంజన్, పట్టణ మహిళా అధ్యక్షురాలు, రమణమ్మ మాజీ ఉపసర్పంచ్ సుబ్రహ్మణ్యం అధ్యాపకులు రామన్న చంద్రమోహన్ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ వలన నష్టపోయిన రైతులకునష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి కేశవరెడ్డి**



**కూడేరు మేజర్ న్యూస్:** ఇటీవల కురిసిన. కురుస్తున్న వర్షాలకు తడిసిన పంటలకు నష్ట పరిహారం సెల్లించి రైతులను ఆదుకోవాలని గిట్టుబాటు ధరతో రైతుసేవా కేంద్రాల ద్వారాకొనుగోలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి కేశవరెడ్డిఅన్నారు. మంగళవారం కూడేరు లో విలేకరులలతో మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా వేరుశనగ, మొక్కజొన్నపంటతోపాటు అనేక రకమైన పంటలు కౌలురైతులు సాగుచేయడము జరిగిందన్నారు. పంటకాలము నూర్పిడీ సమయంఅయింది కాని తుఫాన్ వలన నష్టపోవడము జరిగిందన్నారు అరకొర పండిన పంటలన్ని కోతలుజరుగుతున్నాయి. కాని గిట్టుబాటు అమాంతంగా ధరపతనమయిందన్నారు అప్పుగా కోనుగోలుచేసి నగదు ఇవ్వకుండా రైతులను మోసముచేస్తున్నారన్నారు మరో సమస్య వర్షానికి తడిసిందిని అమాంతంగా రేట్లు తగ్గిస్తున్నారు అందుకోసం క్వింటా మొక్కజొన్నలను 2,500రూ" తోప్రభుత్వమే కొనుగోలు చేయాలి మరియు వేరుశనగ రైతుల పరిస్థితి కూడా చాలా దుర్భరంగా ఉంది వేరుశనగ 42 కిలోల బస్తా 3500రూ" రూపాయలతో కొనుగోలు చేయాలిఅన్నారు అప్పుడే రైతులకు గిట్టుబాటు ధర దక్కుతుంది లేకుంటే సాగుఖర్చులుఅధికమై దిక్కుతోచకరైతులు అప్పుల పాలై ఆత్మహత్యల చేసుకుంటున్నారన్నారు ఇప్పటికైనాకేంద్రరాష్ట్రప్రభుత్వాలు తక్షణమే స్పందించి పత్తి క్వింటా ధరను 10వేల రూపాయలతో కొనుగోలు చేయాలి రైతులు ఖరీఫ్ లో పండించిన పంటలన్నీ ప్రభుత్వమే రైతు సేవా కేంద్రముల ద్వారా గిట్టుబాటు ధర అందించి కొనుగోలు చేయాలని, రబిలో పప్పు శనగ విత్తనాలు ఇంతవరకు అందించలేదు కనీసము ఇప్పుడు అయినా 90శాతము సబ్సిడీతో పప్పుశనగ అందించాలన్నారు. ఇప్పటికైనా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు రైతులను వ్యవసాయకూలీలకు,శ్రామికులకు మౌళిక సదుపాయాలు కల్పించి అన్ని విధాలుగా ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు ఈ సమావేశంలో,సీపీఐ మండలకార్యదర్శి బోయ నాగేంద్ర రైతు సంఘం నాయకులు టీ రమణ సిపిఐ నాయకులు వెంకటేశు లు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కంది లో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

**మడకశిర, మేజర్ న్యూస్:** మండలవ్యాప్తంగా ఈ సంవత్సరంలో అత్యధికంగా నాలుగువేల ఎకరాలలో రైతులు కంది పంటను సాగు చేశారని మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం కంది పంట పూత దశలో ఉన్నదని ఈ దశలో కంది పంటకు శనగపచ్చ పురుగు మరియు మారుక మచ్చల పురుగు ఆశించే అవకాశం ఉందన్నారు. శనగపచ్చ పురుగు ఆశించిన మొక్కలలో ఈ పురుగు పూత మరియు పెందల మీద రంధ్రాలు చేసి తిని పంటకు ఎక్కువ నష్టం కలగచేస్తుందన్నారు. ఈ పురుగు నివారణకు తొలి దశలో క్లోర్ పైరిఫాస్ అనే మందు ఒక లీటర్ నీటికి 2.5 ఎమ్మెల్ కలిపి పిచికారి చేయాలని రైతులకు ఆయన సూచించారు. క్వినాల్ఫాస్ అనే మందు రెండు మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. మారుకా మచ్చల పురుగు ఆశించినప్పుడు ఆకులను లేత మొగ్గలను పూత కలిపి గూడు చేసుకొని తిని వేస్తుందన్నారు. నివారణకు తొలిదశలో క్లోర్ పైరిఫాస్ అనే మందు ఒక లీటర్ నీటికి 2.5 ఎమ్మెల్ కలిపి పిచికారి చేయాలని ఏ విధంగా అసిఫేట్ ఒక గ్రాము లేదా ఏమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకుంటే పురుగును నివారించుకోవచ్చునని మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప రైతులకు సూచించారు.

## నిద్రగట్టలో 'వైకాపా ప్రజా ఉద్యమం' కోటి సంతకాల సేకరణ



**అమరాపురం మేజర్ న్యూస్ అక్టోబర్ 28:** మండల పరిధిలోని నిద్రగట్ట గ్రామంలో స్థానిక మండల కన్వీనర్ త్రిలోకనాథ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈ ఎస్ ఎల్ ఈరలక్కప్ప పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా అమరాపురం మండలం నిద్రగట్ట గ్రామం నందు "రచ్చబండ" కార్యక్రమం నిర్వహించి 'ప్రజా ఉద్యమం' సంతకాల సేకరణ కార్యక్రమం అమరాపురం మండలం నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి సేకరించడం జరిగింది. అనంతరం ఇంటింటికి వెళ్లి పలువురితో సంతకాలు సేకరించడం జరిగినది. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రెండు సంవత్సరాలు ప్రపంచాన్ని పట్టిపీడించిన కరోనా వ్యాధితో ప్రపంచమంతా సంక్షోభంలో ఉన్నా కూడా రాష్ట్రంలోని పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించి ఆ సమయంలోనే ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలను మంజూరు చేసి అందులో ఐదు కళాశాలను పూర్తిచేసి వాటిని ప్రారంభించి. పులివెందుల కళాశాల పూర్తి కావడంతో కేంద్ర ప్రభుత్వం కళాశాల నడపడానికి 50 సీట్లను కూడా మంజూరు చేయడం జరిగినది. కానీ ఇప్పటి కూటమి ప్రభుత్వం వాటిని ప్రారంభించకుండా అడ్డుకొని రాష్ట్రంలోని పేదలకు వైద్య విద్యను అందకుండా ప్రైవేటీకరణ చేస్తుందని పేద ప్రజల పట్ల ప్రభుత్వం ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షులు శివన్న, హేమావతి మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, బి డి నరసింహారాజు, రాజేష్, గోవర్ధన్, నారాయణప్ప ప్రసాద్, భీమ్రాజు, ఆటో తిప్పయ్య, నాగరాజు స్థానిక నాయకులు ఈరన్న, మంజునాథ్, నటరాజు, గుజ్జారప్ప, కాంతరాజు, అశోక్, రవి, స్వామి, టైలర్ మంజునాథ్,హనుమంతరాయప్ప, చిక్క నరసప్ప, లక్ష్మణ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భార్య వెళ్లిపోయిందని కసితో పక్కింటి చిన్నారిపై పాశవిక హత్య!!

# అనంతలో విషాదం!!

### మూడో పట్టణ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్

ఇలాంటి మృగాలపై
కఠిన శిక్షలు తప్పవు సమాజం మేల్కోవాలి

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:**

మానవత్వం చచ్చిన రాత్రి,అరుణోదయ కాలనీని కన్నీళ్లలో ముంచేసిన ఘటన!
నిందితుడు పెన్నయ్యను అరెస్టు చేసినా,
మానవత్వం మనలో మళ్లీ వెలగాలి.
కసి కాదు ,కరుణ పెరగాలి.
ఇలాంటి మృగాలకు కఠిన శిక్షలు తప్పవు.
ప్రతి పాప నవ్వు సురక్షితంగా ఉండే సమాజం మన బాధ్యత.
అనంతపురం నగరంలో చోటుచేసుకున్న ఓ దారుణ ఘటన స్థానికులను, ప్రజలను, పోలీసు వర్గాలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. అరుణోదయ కాలనీ లో జరిగిన ఈ ఘటనలో కేవలం నాలుగేళ్ల అమాయక చిన్నారి ప్రాణం కుటుంబ కసికి బలి అయింది.

అనంతపురం నగరంలోని అరుణోదయ కాలనీలో నివాసముంటున్న హరి, నాగవేణి దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇద్దరు పిల్లలు బంధువుల వద్ద ఉంటుండగా, చిన్నారి బాబు మాత్రమే తల్లిదండ్రులతో ఉండేవాడు. వీరి పక్కింట్లో పెన్నయ్య, సావిత్రి దంపతులు నివసించేవారు. ఇద్దరు కుటుంబాల మధ్య స్నేహం ఏర్పడింది. అయితే, కొన్ని నెలలుగా అపార్థాలు తలెత్తడంతో పెన్నయ్య భార్య సావిత్రి ఇంటి నుంచి వెళ్లిపోయింది. దాంతో, తన భార్య వెళ్లిపోవడానికి కారణం పక్కింటి నాగవేణి అని అనుమానించిన పెన్నయ్య, ఆమెపై కసి పెంచుకున్నాడు. ఆ కసి చివరకు ఒక నిర్దోషి ప్రాణాన్ని తీసింది.
రెండు రోజుల క్రితం అర్ధరాత్రి హరి, నాగవేణి దంపతులు ఒక అవసరంతో బయటకు వెళ్లగా, ఇంట్లో ఉన్న చిన్నారి బాబు అదృశ్యమయ్యాడు. కుటుంబం ఆందోళన చెందుతూ రాత్రంతా వెతికినా ఫలితం లేకపోయింది. వెంటనే మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.
తర్వాత ఉదయం ధోబీ ఘాట్ వద్ద సంచిలో చిన్నారి మృతదేహం కనుగొనబడింది. ఆ దృశ్యం చూసిన వారందరూ కలత చెందారు. పోలీసుల బృందం సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఘటన స్థలానికి చేరి దర్యాప్తు చేపట్టింది. సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా నిందితుడు పెన్నయ్యను అదుపులోకి తీసుకున్నారు.
పోలీసులు ప్రాథమిక విచారణలో కుటుంబ విభేదాలే ఈ ఘోర హత్యకు కారణమని తెలిపారు. చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

**సామాజిక స్పృహ, మానవత్వం ఎక్కడ పోయింది??**
ఇలాంటి ఘటనలు ప్రతి కుటుంబానికి హెచ్చరిక వంటివి. కుటుంబ విభేదాలు, కసి, అసూయలు ఇవి మనిషిని మృగమయ్యేలా మారుస్తున్నాయి. ఒక చిన్నారి నవ్వును, జీవితాన్ని హరించగలిగిన సమాజంలో మనం ఏమి కోల్పోతున్నామో ఆలోచించాల్సిన సమయం ఇది.
నిందితుడికి కఠినమైన శిక్ష విధించాలి, ఇలాంటి క్రూరత మళ్లీ పునరావృతం కాకుండా చట్టం బలంగా నిలవాలి.
విషాద కవిత: "పాప నవ్వు మౌనమైంది'

నిన్న ఆడిన బాబు, బొమ్మలతో మాటాడిన పాపా,
ఈ రోజు నిశ్శబ్దంగా సంచిలో నిద్రిస్తున్నావా?
నిన్న నీ నవ్వు గాలిలో మెరిసింది,
నేడు ఆ గాలి కూడా నీ కోసం ఏడుస్తోంది.
అమాయకం నీ ముఖం, దేవుడిలా నీ హాసం,
కసి చేతిలో నశించిన నీ ప్రాణం ఎంత నష్టం!
నిన్న నీ తల్లి మమతతో ఒడిలో ఉండగా,
నేడు ఆమె కన్నీళ్లు నీపై వర్షమై పడుతున్నాయి.
హృదయం రాయి అయిన మానవులారా,
ఇంకెంత పాపం, చాలు? ఇంకెంత రక్తం?
పాప నవ్వు మౌనమైంది,
కానీ ఆమె ప్రాణం మనసులను మేల్కొలపాలి.

# ప్రతిభా పాఠశాల పైన చర్యలు తీసుకోవాలి..

**రేకుల షెడ్డు, ఇళ్ళల్లో స్కూల్ నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమా..**

**మెడికల్,కాలేజీ,ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ..**




**కూడేరు మేజర్ న్యూస్:** వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివైస్ జగన్ మోహన్ రెడ్డి,ఆదేశాలు మేరకు ఉరవకొండనియోజకవర్గం మాజీశాసనసభ్యులురాష్ట్ర పిఏసిమెంబెర్,వై.విశ్వేశ్వరరెడ్డి సూచనలు మేరకుకూడేరు మండల పరిధిలోని కమ్మూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ రంగారెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.మెడికల్ కాలేజీ ప్రవేటికరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కోటిసంతకాలు, రచ్చ బండ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగామండల పార్టీ అధ్యక్షులు, బైరెడ్డి రామచంద్రారెడ్డి, బీసీసెల్ జిల్లా అధ్యక్షులు సేజాలదేవేంద్ర, నియోజకవర్గం ట్రేడ్ యూనియన్అధ్యక్షులు వడ్డే గంగాధర్, హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మెడికల్ కాలేజీ లు ప్రవేటి కరణ ప్రజా ఉద్యమం, కోటి సంతకాలు గురించి, వైయస్సార్ పార్టీ బలోపేతం,భవిష్యత్తులోపార్టీ విధి విధానాలు ప్రజలకు ఏవిదంగా వివరించాలి అనే విషయాలు రచ్చ బండ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగింది. అందరి ఆమోదంతోగ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గ్రామ పంచాయతీ కమిటీఅధ్యక్షులు పాటిల్ రామసుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శులుపల్లా నారాయణ స్వామి,మచ్చా ఈశ్వరయ్య.కె బసప్ప, టీ క్రిష్ణ,కార్యదర్శులుపెద్దరంగా రెడ్డి,వై సుబ్బన్న,సి అనిల్ కుమార్, హెచ్డి,సంగప్పకమిటీ సభ్యులు,పి వెంకటరామి రెడ్డి ఏ నాగభూషణం,వీర నారాయణప్ప,ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వీరికి సర్పంచ్ రంగారెడ్డి,బైరెడ్డి రామచంద్రారెడ్డి, దేవేంద్ర గంగాధర్ స్థానిక వైస్సార్సీపీ నాయకులు అభినందనలు తెలుపుతూ,పార్టీ కోసం ప్రజల సమస్యలపైకృషి చేయాలి అని వివరించారు.కొత్తగా ఎన్నుకోబడిన నూతన కమిటీ సభ్యులుఉరవకొండమాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సెలవు దినాలలో తరగతులు నిర్వహిస్తున్న

# కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి..

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా..

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా బుక్కరాయసముద్రం మండలంలో నిర్వహిస్తున్న ప్రతిభ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని.. జిల్లావ్యాప్తంగా రేకుల షెడ్డులలో నిర్వహిస్తున్న విద్యాసంస్థల పైన విచారణ జరిపి సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిఇఓ కార్యలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఏడి మునీర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు, కుళ్లాయి స్వామి మాట్లాడుతూ.. బుక్కరాయసముద్రం మండలంలోని ఉన్న ప్రతిభా పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రేకుల షెడ్డులో ఇంటిలో విద్యాసంస్థలు నిర్వహిస్తున్నారన్నారు. చిన్న చిన్న గదులు ఏర్పాటు చేసుకొని ఒక గదిలో 30 నుంచి 50 మంది విద్యార్థులను ఉంచి పాఠశాల నడుపుతున్నారని, గతంలో రేకుల షెడ్డులో పాఠశాల నిర్వహిస్తున్న దానిలో బండలు విరిగిపడి విద్యార్థుల ప్రాణాలు పోవడం జరిగిందని గుర్తు చేశారు. ఇరుకైన గదులలో విద్యార్థులను ఉంచుతూ కనీసం పాఠశాలకు గ్రౌండ్ లేకుండా హైవేకి దగ్గరలోనే గేటు పెట్టుకొని విద్యార్థులు బయటకు వస్తే కనీసం స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయకుండా అటువైపు నుంచి ఎవరైనా స్పీడ్ గా వస్తే విద్యార్థుల ప్రాణాలు గాల్లో కలుస్తాయని పేర్కొన్నారు. ప్రతిభ పాఠశాల పైన జిల్లా విద్యాశాఖ అధికారులు ఎంక్వైరీ చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా చాలా ప్రైవేట్ పాఠశాలలు రేకుల షెడ్డులలో నిర్వహిస్తూ గ్రౌండ్ లేకుండా ఇరుకైన గదులు ఏర్పాటు చేసుకొని సరైన వసతులు ఏర్పాటు చేయకుండా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. సెలవు దినాలలో తరగతులు నిర్వహించరాదని, డీఈవో తెలిపినప్పటికీ వారి ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోకుండా ప్రతి సెలవు దినాలలో తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రతిభ పాఠశాలను సీజ్ చేయాలని అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా రేకుల షెడ్డులలో నిర్వహిస్తున్న పాఠశాల పైన ఎంక్వయిరీ చేసి వాటిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యాసంస్థల ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్, జిల్లా సహాయ కార్యదర్శి చందు, నగర కోశాధికారి నాని, నాయకులు బాబ్జాన్, అఫీన్, సాయి, రాజు, సన్నీ, సంతోష్, విక్రమ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## రూరల్ పోలీస్ స్టేషన్లో బ్లడ్ క్యాంప్

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్లో బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి తెలిపారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా నేడు బుధవారం ఉ-7గం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ క్యాంప్ నందు రక్త సేకరణ కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, వైద్య పరీక్షల కోసం అల్ట్రాటెక్ పరిశ్రమ నుండి వైద్యులు పాల్గొంటున్నట్లు తెలిపారు. కావున ఈ అవకాశాన్ని తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు,రక్తదాతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వరద ప్రభావిత కాలనీలో డిఎల్‌డివో పర్యటన

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : వరద ప్రవహానికి గురైన అనంతపురము రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీలోని విశ్వశాంతి నగర్‌లో డిఎల్‌డివో నాగశివలీల మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోకి ఇటివల వర్షపు నీరు ఎలా చేరిందని.. భవిష్యత్తులో వర్షపు రాకుండా ఎలాంటి పనులు చేపట్టాలి..అనే అంశాలపై స్థానిక ప్రజలు, పీఆర్ ఏఈతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. తగిన ప్రతిపాదనలు పంపాలని డిఎల్‌డివో తెలిపారు. పంచాయతీలో అభివృద్ధి, చెత్త సేకరణ, పన్నుల వసూళ్లు పనులపై పంచాయతీ కార్యదర్శి యూ. హిదయతూల్లాతో ఆమె వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.దివాకర్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## నేడు సాధారణ సర్వ సభ్య సమావేశం

**కూడేరు మేజర్ న్యూస్:-** నేడు సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు కూడేరు ఎంపీడివో కుళ్లాయ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. సాధారణ సర్వసభ్య సమావేశము మండల ప్రజా పరిషత్ కూడేరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం : నేడు ఉదయం 10:30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సభా భవనం నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశమునకు అందరూ మండల ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సర్పంచులు, కో-ఆప్షన్ సభ్యులు, మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు అందరూ తప్పక హాజరు కావలసినదిగా కోరారు

## పారిశుద్ధ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ లో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. అనంతరం కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మూడు నాలుగు దశాబ్దాలుగా సేవలందిస్తున్న పారిశుద్ధ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు.విధుల్లో ఉన్న సమయంలో మరణించిన పారిశుద్ధ కార్మికుల కుటుంబాలకు గతంలో అమలులో ఉన్న అనుకంప నియామక విధానాన్ని తిరిగి అమలు చేసి, వారి కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఇంకా అనేక సమస్యలు పారిశుద్ధ కార్మికుల ఎదుర్కొంటున్నారని... సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శులు గద్దల నాగభూషణం, అంపవతి గోవిందు, కాసాని నాగరాజు, జిల్లా అధ్యక్షుడు అంకె కుళ్ళయప్ప, జిల్లా ఇన్చార్జి హనుమంతు, నాయకులు గోపాల్ , నరేంద్ర జిలన్ భాష ,గఫూర్, గవ్వల ఓబులేసు నాగ రత్నమ్మ,తదితరులు పాల్గొన్నారు.



# దళితుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎస్సీ వెల్ఫేర్ అసెంబ్లీ కమిటీ

- సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలి.
- అధికారులకు ఏపీ లెజిస్లేచర్ ఎస్సీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వర్ల ఆదేశం.
- అనంతపురంజిల్లాలో ఎస్సీ వెల్ఫేర్ కమిటీ పర్యటన, అధికారులతో భేటీ.

**మడకశిర, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని షెడ్యూల్ కులాలకు చెందిన ప్రజలు ఎవరూ సమస్యల్లో మగ్గిపోకూడదని, వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేసేందుకు ఏపీ లెజిస్లేచర్ ఎస్సీ వెల్ఫేర్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఎస్సీ వెల్ఫేర్ అసెంబ్లీ కమిటీ చైర్మన్, పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా తెలిపారు.. అనంతపురంజిల్లాలో ఏపీ లెజిస్లేచర్ ఎస్సీ వెల్ఫేర్ కమిటీ మంగళవారం పర్యటించింది. ఈ సందర్భంగా అనంతపురంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎస్సీ సామాజికవర్గం సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజాసమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్) నిర్వహించారు. కమిటీ చైర్మన్ వర్ల కుమార్ రాజా పలువురు ఎస్సీ ప్రజల వద్ద నుండి వినతులు స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకుని, సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషణ్ కుమార్, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పాల్గొని ప్రజల వద్ద వినతులు స్వీకరించారు. దళితులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించడానికి ఈ కమిటీ పనిచేస్తుందని వారు తెలిపారు. గ్రీవెన్స్ అనంతరం అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏపీ లెజిస్లేచర్ ఎస్సీ వెల్ఫేర్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా అధికార యంత్రాంగంతో కమిటీ సభ్యులు జిల్లాలో ఎస్సీలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార అంశాలపై కమిటీ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. షెడ్యూల్డ్ కులాల ప్రజల సంరక్షణ కోసం పోలీసు యంత్రాంగం తీసుకుంటున్న చర్యలపై ఎస్పీని ఆరా తీశారు. జిల్లా ఎస్పీ ఎస్సీల సమస్యల పరిష్కారం, వారి సంరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలపై కమిటీకి వివరాలు అందించారు. వివిధ శాఖల అధికారులు తమ దృష్టికి వచ్చిన సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన





నివేదికలను కమిటీకి అందజేశారు. ఎస్సీల అభ్యున్నతి కోసం ఎం.ఎస్.ఎం.ఈ లకు అందించాల్సిన ప్రోత్సాహకాలు, దానికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా కమిటీ చైర్మన్ మరియు సభ్యులు అధికారులకు పలు సూచనలు చేశారు. ఎస్సీలకు సొంత ఇళ్ల స్థలాలు, సొంత ఇళ్లు ఉన్నాయా, లేదా? అనే అంశాలపై అధికారులు సచివాలయాల పరిధిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, ప్రజల వద్ద నుండి తమ తమ అవసరాలను అడిగి తెలుసుకోవాలని ఆదేశించారు. సొంతిల్లు, సొంతింటి స్థలం లేని వారి వివరాలు తీసుకోవాలని, తదనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించిన నివేదికను అందించాలని అధికారులకు సూచించారు. బేడ, బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చే అంశం, ఆర్డీటీ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యూవల్, ఎస్కే యూనివర్శిటీలో బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, ఎస్సీ సంక్షేమ హాస్టల్ సమస్యలు, ఎస్సీ కాలనీల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, పాఠశాల భవనాల ఏర్పాటు, విదేశీవిద్య పథకం అమలు వంటి అంశాలపై అధికారులకు కమిటీ పలు సూచనలు చేసింది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టానికి సంబంధించిన కేసులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు పనిచేయాలని, చట్టానికి సంబంధించి మండలాలు, జిల్లాల స్థాయిలో నిర్వహించాల్సిన సమావేశాలు సక్రమంగా నిర్వహించాలని కమిటీ అధికారులను ఆదేశించింది. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్, సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ముగిసిన ఎస్వీ కళాశాల విద్యార్థుల జాతీయ ప్రత్యేక శిబిరం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జాతీయ సేవ పథకంలో భాగంగా స్థానిక ఎస్వీ డిగ్రీ, పిజి కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆదేశాల మేరకు యూనిట్ 1 జాతీయ ప్రత్యేక శిబిరాన్ని ఆలమూరు గ్రామ సర్పంచ్ జి.సౌమ్య ఆధ్వర్యంలో ఏడవ రోజు కార్యక్రమంలో బాగంగా మంగళవారం అక్షరాస్యత పై సర్వే నిర్వహించారు.అనంతరం పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛ భారత్ పై వక్తృత్వ పోటీలు నిర్వహించి పరీక్షా సామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్. ఎమ్ . కె.రవి ప్రసాద్,ఎన్.ఎస్. ఎస్ పిఓలు జి.ఆనంద్ బాబు , టి.సుదర్శన్ రెడ్డి వాలంటీర్లు,కృతిక,నవిత,గౌతమి,హారిక,నవ్య, షర్మిల, మల్లీశ్వరి, కుష్మిద,ప్రవీణ్, ప్రకాష్,నరేష్, రోహిత్, విష్ణు వర్ధన్,మురళి తదితరులు పాల్గొన్నారు.



## ఇంచార్జ్ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

**గుడిబండ, రూరల్ న్యూస్:** వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని హిరేతుర్పి గ్రామంలో మంగళవారం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో నాయకులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ, కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరించి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టామని ఇంచార్జ్ ఈరలకప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో మెడికల్ కాలేజీలను ప్రభుత్వం ఆధీనంలో నడపకుండా ప్రైవేటీకరణ పేరుతో పేద ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. చంద్రబాబు పాలనలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన మందులు రో గులకు అందడం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెడికల్ కాలేజీలను పూర్తి చేయాల్సింది పోయి ప్రైవేటుకు అమ్మేయడానికి సిద్ధపడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వంపై పోరాటంలో భాగంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని వైఎస్ఆర్సిపి ఇన్చార్జి ఈరలక్కప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యంజారేగౌడ్ , ఎంపీటీసీ భోజరాజు, పంచాయతీ అధ్యక్షులు దాదు, మహిళా అధ్యక్షురాలు లోకమ్మ, భోజగౌడ, బోరప్ప, గిరీష్, కుమార్, కిట్టయ్య, ఈరన్న, శివలింగప్ప, మాలింగప్ప, గోవిందప్ప, శివకుమార్, బి చిత్తయ్య, బొమ్మలింగప్ప,కిట్టప్ప, హనుమంతు, ముడ్లప్ప, తమ్మన్న నాగప్ప, వడ్డీ బాబు, ముద్దరాజు వాలంటీర్ భాస్కర్ తదితర వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన..

### -172 మందికి కంటి వైద్య పరీక్షలు..

### - శస్త్ర చికిత్సకు 117 మంది ఎంపిక..

**గుడిబండ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఈనాడు విలేఖరి షబ్బీర్ తల్లిదండ్రులు స్వర్గీయ అస్మ త్ ఉన్నిసా, స్వర్గీయ అబ్దుల్ హమీద్ ఖా న్, జ్ఞాపకార్థం నిర్వహించిన ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 172 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో117 మంది శస్త్ర చికిత్సకు ఎంపికయ్యారు వీరిని, బెంగళూరులోని శంకర్ కంటి ఆసుపత్రికి శస్త్ర చికిత్స కోసం 117 మందిని ఉచితంగా బస్సులో తరలించారు, వీరికి అక్కడ కంటి ఆపరేషన్ లకు సంబంధించి వైద్య నిపుణులచే ఉచితంగా ఆపరేషన్ చేయించి వారికి అద్దాలతో పాటు లెన్స్ లు



అవసరమైతే వాటిని కూడా ఉచితంగా అమర్చనున్నట్లు షబ్బీర్ తెలిపారు. శస్త్ర చికిత్స కోసం వెళ్ళిన వారికి ఉచిత భోజన వసతులు కూడా కల్పించి వారినీ శస్త్ర చికిత్స అనంతరం మళ్లీ వారి వారి గ్రామాలకు శంకర్ కంటి ఆసుపత్రి యాజమాన్యం చేర్చవచ్చునని ఈనాడు విలేఖరి షబ్బీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిర నిర్వాహకులు షబ్బీర్, మండలంలోని సీనియర్ పాత్రికేయులు బి.నాగరాజు, రాజకుమార్, రంగనాథ్, ఎస్ హెచ్ రాయుడు, శ్రీధర్, తిప్పేస్వామి, రంగధామప్ప, రాయుడు, శంకర్ కంటి ఆసుపత్రి ఫీల్డ్ ఆఫీసర్ శివ ప్రకాష్, దాదాపు 10 మంది శంకర్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గ రైతులను ఆదుకోవాలని కోరుతూ బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో 2025 సంవత్సరంలో ఖరీఫ్ పంట సాగు చేసిన రైతులకు వర్షబావ పరిస్థితుల వలన పంటలు నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందించేలా తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. రబీ సాగుకు అనువుగా వర్షాలు కురుస్తుండటం వలన రైతులకు కావలసిన విత్తనాలు,ఎరువులు, క్రిమి సంహారక మందులు రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచాలని కోరారు.అవసరమైన రైతులకు శనగ విత్తనాలు అందించాలని కోరారు. సుబ్బరాయుడు సాగర్ నుండి నీటిని వదిలి పుట్లూరు మండలంలోని పుట్లూరు,కొమటికుంట్ల, గరుగుచింతలపల్లి చెరువులు, ఎల్లనూరులోని బొప్పేపల్లి చెరువులను నీటితో నింపాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాము, నరసింహారెడ్డి,రాజశేఖర్ రెడ్డి,వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాపంపేట బాధితులతో 31న సిపిఐ జాతీయ కార్యదర్శి కే. రామకృష్ణ ముఖాముఖి

### కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి పిలుపు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** తమ నివాసం ఉంటున్న ఇళ్లస్థలాలను ఆక్రమిస్తారని, కబ్జా చేస్తారని గత కొన్ని నెలలుగా.. తీవ్ర ఆందోళన చెందుతున్న అనంతపురం రూరల్ మండలంలోని పాపంపేటలో నివాసముంటున్న పేద మధ్యతరగతి ప్రజలతో సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ ఈనెల 31న ముఖాముఖి నిర్వహిస్తారని, ఈ కార్యక్రమానికి భూ బాధితులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన పాపంపేట పంచాయతీలో సిపిఐ నాయకులతో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ముఖాముఖి కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపంపేటలో ఏళ్ల తరబడి చట్టబద్ధంగా, ప్రభుత్వ నిబంధనలు ప్రకారం స్థలాలను కొనుగోలు చేసి.. ఇల్లు కట్టుకుని నివాసం ఉంటున్న పేద, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగ వర్గాలను.. గత కొన్ని నెలలుగా కొందరు భూ కబ్జాదారులు రాజకీయ అండదండలతో ఈ స్థలాలు మావని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. పాపంపేట



బాధితులకు సిపిఐ అండగా నిలిచి.. పోరాడుతుందని.. ఈ క్రమంలోనే సిపిఐ జాతీయ కార్యదర్శి పర్యటన రామకృష్ణ పాపంపేట బాధితులకు భరోసా ఇచ్చి అండగా నిలబడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు మల్లికార్జున, రాజారెడ్డి, నగర కార్యదర్శి శ్రీరాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేశవరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రమణయ్య, రాప్తాడు నియోజవర్గ కార్యదర్శి రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హనుమంతురాయుడు, కుళ్లాయిస్వామి, సిపిఐ మండల కార్యదర్శి నరేష్, సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్ నాయకులు కృష్ణుడు, అల్లిపీరా, జయలక్ష్మి ,ధనుంజయ, ఎల్లుట్ల నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.